E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ

డిజిటల్ పత్రిక

విలేకర్లు కావలెను
ప్రజా గొంతుక
ఈ పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో
అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని
నియోజకవర్గాలలో,మండలాల్లో రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.
సంప్రదించండి 9948686969

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 169 (కాంప్లిమెంటరీ కాపీ) 17-4 - 2024 పేజీలు : 14

Digital Edition



# గల్ఫ్ కార్మికులకు ప్రత్యేక బోర్డు!

- సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థ
- సెప్టెంబరు 17లోగా ఏర్పాటు చేస్తాం
- ఇప్పటికే పాలసీ ముసాయిదా సిద్ధం
- ఏజెంట్ల మోసాలు అరికట్టేందుకు చర్యలు
- గల్ఫ్ కార్మిక సంఘాల నేతలతో సీఎం రేవంత్‌రెడ్డి
- కాంగ్రెస్ పార్టీలో చేరికల జాతర
- హస్తం గూటికి వేణుగోపాలాచారి
- రాజేశ్వర్‌రావు, రంగారెడ్డి డీసీసీబీ చైర్మన్ సత్తయ్య..

గల్ఫ్ ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 16 :
తెలంగాణ నుంచి గల్ఫ్, ఇతర దేశాలకు వలస వెళ్లే కార్మికుల రక్షణ, సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఆయా కార్మికుల కోసం ప్రత్యేకంగా ఓ బోర్డు ఏర్పాటుకు అధ్యయనం జరుగుతోందని వెల్లడించారు. గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి సెప్టెంబరు 17లోగా ఓ ప్రత్యేక వ్యవస్థను తీసుకువస్తామని తెలిపారు. అలాగే, గల్ఫ్ వెళ్లే కార్మికులు ఏజెంట్ల చేతిలో మోసపోకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గల్ఫ్ కార్మిక సంఘాల నేతలతో సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో మంగళవారం సమావేశమయ్యారు. వివరాలు 2లో




# నెత్తురోడిన బస్తర్

- ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్
- 29 మంది మావోయిస్టులు హతం
- మృతుల్లో అగ్రనేత శంకరరావు?
- ముగ్గురు బీఎస్ఎఫ్ జవాన్లకు గాయాలు

దండకారణ్యం కాల్పులతో దద్దరిల్లుతోంది. ఛత్తీస్‌గఢ్‌లో ఎటు చూసినా భద్రత బలగాలే..కూంబింగ్ ఆపరేషన్లతో పచ్చని అడవుల్లో రక్తం ఏరులైపారుతోంది. సార్వత్రిక ఎన్నికలకు మూడు రోజులకు ముందు..ఏకంగా 29 మంది మావోయిస్టులు హతం కావటం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు అడవిలో ఎప్పుడు ఏం జరుగుతుందో..ఎక్కడ నుంచి తూటాలు వస్తాయో..తెలియక అడవి బిడ్డలు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ఎదురు కాల్పుల పేరిట నరమేధం జరుగుతోందని, ఈ రక్త చరిత్రను ఆపాలని పౌరసంఘాలు, మేధావి వర్గాలు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు. వివరాలు 2లో



# ఎంపీ ఎన్నికలపైనే బీఆర్ఎస్ భవిష్యత్

- పదవులు అనుభవించినవారే జారుకుంటున్నారు.. అసలైన ఉద్యమకారులే మిగిలారు
- పార్లమెంట్ ఎన్నికల తర్వాత.. తెలంగాణలో రాజకీయ మార్పులు
- రాముణ్ని మొక్కుదాం.. బీజేపీని తొక్కుదాం: కేటీఆర్

ఆదిలాబాద్, ఏప్రిల్ 16 :
ప్రస్తుత పార్లమెంటు ఎన్నికలు.. బీఆర్ఎస్ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మంత్రి పదవి, పెద్ద పెద్ద పదవులు అనుభవించిన వారంతా అధికారం పోగానే పార్టీ నుంచి జారుకుంటున్నారని విమర్శించారు. వివరాలు 2లో

## గల్ఫ్ కార్మికులకు ప్రత్యేక బోర్డు!

**సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థ**
**సెప్టెంబరు 17లోగా ఏర్పాటు చేస్తాం**
**ఇప్పటికే పాలసీ ముసాయిదా సిద్ధం**
**ఏజెంట్ల మోసాలు అరికట్టేందుకు చర్యలు**
**గల్ఫ్ కార్మిక సంఘాల నేతలతో సీఎం రేవంత్‌రెడ్డి**
**కాంగ్రెస్ పార్టీలో చేరికల జాతర**
**హస్తం గూటికి వేణుగోపాలాచారి**
**రాజేశ్వర్‌రావు, రంగారెడ్డి డీసీసీబీ చైర్మన్ సత్తయ్య..**

**గల్ఫ్ ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 16 :**

తెలంగాణ నుంచి గల్ఫ్, ఇతర దేశాలకు వలస వెళ్లే కార్మికుల రక్షణ, సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఆయా కార్మికుల కోసం ప్రత్యేకంగా ఓ బోర్డు ఏర్పాటుకు అధ్యయనం జరుగుతోందని వెల్లడించారు. గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి సెప్టెంబరు 17లోగా ఓ ప్రత్యేక వ్యవస్థను తీసుకువస్తామని తెలిపారు. అలాగే, గల్ఫ్ వెళ్లే కార్మికులు ఏజెంట్ల చేతిలో మోసపోకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గల్ఫ్ కార్మిక సంఘాల నేతలతో సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని ఓ హెూటల్‌లో మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గల్ఫ్ కార్మికుల్లో ఉత్తర తెలంగాణ ప్రాంతానికి చెందిన వారే అధికంగా ఉన్నారని అన్నారు. వీళ్లలో కొందరు ఏజెంట్ల బారిన పడి, మరికొందరు యజమానుల చేతిలో ఇరుక్కొని ఇబ్బందులు పడుతున్నారని సీఎం రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గల్ఫ్ దేశాలతో పాటు ఇతర దేశాలకు వెళ్లే కార్మికుల కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటుకు అధ్యయనం జరుగుతుందని చెప్పారు. అలాగే, గల్ఫ్ కార్మికులకు సాయం చేసేందుకు ప్రజాభవన్‌లో ఒక ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని అన్నారు. ఓ సీనియర్ ఐఏఎస్ అధికారి ఆధ్వర్యంలో ఈ వ్యవస్థ పని చేస్తుందని తెలిపారు. అలాగే, ఓ టోల్ ఫ్రీ నెంబర్‌ను కూడా అందుబాటులోకి తెస్తామని చెప్పారు. గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి సెప్టెంబరు 17 లోగా ఒక వ్యవస్థను అందుబాటులోకి తెచ్చే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. ఇందుకోసం ఫిలిప్పీన్స్ దేశం, కేరళ రాష్ట్రంలో అమలులో ఉన్న ప్రవాసీ సంక్షేమ విధానాలను అధ్యయనం చేసి ఒక ముసాయిదాను రూపొందించామని చెప్పారు. ప్రధాన మంత్రి కార్యాలయంలో విదేశీ మంత్రిత్వ శాఖ వ్యవహారాలను ఎనిమిదేళ్ల పాటు పరిశీలించిన శేషాద్రి అనే సీనియర్ అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతోందన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత గల్ఫ్ కార్మిక సంఘాలను ఆహ్వానించి.. పాలసీ డాక్యుమెంట్‌పై అభిప్రాయ సేకరణ చేపట్టి ముందడుగు వేస్తామని చెప్పారు. గల్ఫ్ కార్మికులకు న్యాయ సహాయం అందించేందుకు అవసరమైన చర్యలు కూడా తీసుకుంటున్నామని వివరించారు. ముఖ్యంగా ఏజెంట్ల చేతిలో జరిగే మోసాల అడ్డుకట్టపై దృష్టి పెట్టామని రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రతి ఏజెంటూ రాష్ట్ర ప్రభుత్వం వద్ద తమ పేరు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే, గల్ఫ్ వెళ్లే కార్మికులకు వివిధ అంశాలపై ఓ వారం రోజులు శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. రైతు బీమా మాదిరిగా గల్ఫ్ కార్మికులకు కూడా బీమా సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గల్ఫ్ కార్మికుల తరపున పార్లమెంటులో గొంతు వినిపించేందుకు నిజామాబాద్ లోక్‌సభ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**బీసీ రాజ్యాధికార సమితి హర్షం**

గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చొరవపై బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేశ్ హర్షం వ్యక్తం చేశారు. గతంలో 'బొగ్గుబాయి-ముంబాయి-దుబాయి" అంటూ గల్ఫ్ వాసులకు తియ్యటి మాటలు చెప్పిన కేసీఆర్ పదేళ్ల కాలంలో గల్ఫ్ వలస కార్మికులను పట్టించుకోలేదని పేర్కొన్నారు. గల్ఫ్ కార్మికులు వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు, రాజకీయ నేతలుగా ఎదిగేందుకు సీఎం రేవంత్ రెడ్డి చొరవ తీసుకోవాలని కోరారు. గల్ఫ్ బాధితులను కాపాడేందుకు దుబాయ్ కాన్సులేట్ సౌజన్యంతో రెస్క్యూ టీం ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు. అలాగే, బాధిత కుటుంబాల కోసం టోల్‌ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటుచేయాలని కోరారు.

## ఎంపీ ఎన్నికలపైనే బీఆర్ఎస్ భవిష్యత్

**పదవులు అనుభవించినవారే జారుకుంటున్నారు.. అసలైన ఉద్యమకారులే మిగిలారు**
**పార్లమెంట్ ఎన్నికల తర్వాత.. తెలంగాణలో రాజకీయ మార్పులు**
**రాముణ్ని మొక్కుదాం.. బీజేపీని తొక్కుదాం: కేటీఆర్**

**ఆదిలాబాద్, ఏప్రిల్ 16 :**

ప్రస్తుత పార్లమెంటు ఎన్నికలు.. బీఆర్ఎస్ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మంత్రి పదవి, పెద్ద పెద్ద పదవులు అనుభవించిన వారంతా అధికారం పోగానే పార్టీ నుంచి జారుకుంటున్నారని విమర్శించారు. మంగళవారం ఆదిలాబాద్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ పార్లమెంట్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి కేటీఆర్ హాజరై మాట్లాడారు. "రాసి పెట్టుకోండి.. పార్లమెంట్ ఎన్నికల తర్వాత తెలంగాణలో భారీ రాజకీయ మార్పులు చోటుచేసుకుంటాయి. గెలిచిన ఎంపీలతో కలిసి సీఎం రేవంత్ బీజేపీలోకి జంప్ అవడం ఖాయం" అని కేటీఆర్ అన్నారు. అరచేతిలో వైకుంఠం చూపి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. వంద రోజులు గడిచినా వాటిని నేరవేర్చలేదని విమర్శించారు. డిసెంబరు 9న అధికారంలోకి రాగానే రూ.2లక్షల రుణమాఫీపై సంతకం చేస్తానని చెప్పిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు పంద్రాగస్టు వరకు మాఫీ చేస్తానంటూ కొత్త కథ చెబుతున్నారని మండిపడ్డారు. రైతుబంధు ఏమైందని ప్రశ్నిస్తే మంత్రి వెంకట్‌రెడ్డి చెప్పుతో కొడతానంటున్నారని, మే 13న రైతులు కాంగ్రెసను చెప్పుతో కొట్టే పరిస్థితి వచ్చిందని వ్యాఖ్యానించారు. "రేవంత్‌రెడ్డి జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతూ పేగులను మెడలో వేసుకుంటా అంటాడు.. అసలు నువ్వు ముఖ్యమంత్రివా? లేక బోటికొట్టే వాడివా?' అని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

**ఉద్యమం పని చేసినవారే మిగిలారు..**

తమ పార్టీ నుంచి పోయిన వారంతా ఉద్యమంలో పనిచేసిన వారు కాదని, అసలు ఉద్యమం చేసినవారే ఇప్పుడు పార్టీలో మిగిలారని కేటీఆర్ తెలిపారు. దేశంలో అత్యధికంగా లక్షా 60 వేల 283 మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చింది తెలంగాణ రాష్ట్రమేనని, దీనిని ఎన్నికల్లో ప్రజలకు చెప్పుకోలేక పోయామని పేర్కొన్నారు. ఈ ఎన్నికలు బీఆర్ఎస్ రాజకీయ భవిష్యత్తును నిర్ణయిస్తాయని, ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తామే ఇచ్చినట్లు చెప్పుకొంటున్న 32 వేల ఉద్యోగాలను కేసీఆర్ ప్రభుత్వమే ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదన్నారు. మందికి పుట్టిన బిడ్డను వారి బిడ్డగా చెప్పుకోవడం కాంగ్రెసకు అలవాటైందని ఎద్దేవా చేశారు. కరోనా పరిస్థితుల నేపథ్యంలో సంక్షేమ పథకాలను ఆపకుండా ఉండేందుకు.. ఉద్యోగుల వేతనాల చెల్లింపుల్లో కొంత ఆలస్యమైన మాట వాస్తవమేనన్నారు. అంతే తప్ప.. ఉద్యోగులు, ఉపాధ్యాయులతో తమకు ఎలాంటి శత్రుత్వం లేదన్నారు. బీజేపీకి మెజారిటీ వస్తే రాజ్యాంగాన్ని మార్చడంతోపాటు ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు లేకుండా మాయం చేసే ప్రమాదం ఉందన్నారు. "రాముడు ఏ పార్టీ వాడు కాదు. రాముణ్ని మొక్కుదాం.. పైసా పని చేయని బీజేపీని పండబెట్టి తొక్కుదాం" అని కేటీఆర్ అన్నారు. ఇదిలా ఉండగా.. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పలు పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లకు పార్టీ సమన్వయకర్తలను నియమించినట్లు కేటీఆర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## సివిల్స్‌లో సత్తా చాటిన.. ఉమ్మడి వరంగల్ యువత



**వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి**

యూపీఎస్సీ ఫలితాల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన నలుగురు యువకులు విజేతలుగా నిలిచారు. గతేడాది ఐపీఎస్ సాధించిన జయసింహారెడ్డి ఈసారి 103వ ర్యాంకు సాధించడంతో ఈసారి ఐఏఎస్ సాధించే అవకాశాలు అధికంగా ఉన్నాయి. ఎట్టకేలకు తన లక్ష్యాన్ని సాధించడంతో ఆ కుటుంబంలో హర్షం వ్యక్తం చేసింది. వరంగల్ పరిశోధనా స్థానంలో ప్రముఖ శాస్త్రవేత్త ఉమారెడ్డి కుమారుడే జయసింహారెడ్డి. రఘునాథపల్లి మండలకేంద్రానికి చెందిన కొయ్యాడ ప్రణరు 554వ ర్యాంకు సాధించారు. ప్రణరు ఎలాంటి కోచింగ్ లేకుండానే ఈ ర్యాంకు సాధించడం గమనార్హం. గతేడాది 885వ ర్యాంకు సాధించిన ప్రణరు ఐఆర్ఎంఎస్ రావడంతో ప్రస్తుతం శిక్షణలో ఉన్నారు. గీసుకొండ మండలం అనంతారం గ్రామానికి చెందిన సయింపు కిరణ్ 568వ ర్యాంకు సాధించారు. వరంగల్ శివనగర్‌కు చెందిన కోట అనిల్‌కుమార్‌కు 764 ర్యాంకు సాధించారు. కిరణ్‌కు ఐపీఎస్ వచ్చే అవకాశముండగా, కోట అనిల్‌కుమార్‌కు ఐఆర్ఎస్ వచ్చే అవకాశమున్నట్లు అంచనా వేస్తున్నారు.


**నిరాశపడని సయింపు కిరణ్**

568వ ర్యాంకు సాధించిన సయింపు కిరణ్.. తల్లిదండ్రులు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. కిరణ్ వరంగల్ మామునూరులోని జవహర్ నవోదయ విద్యాలయంలో పాఠశాల విద్యనభ్యసించారు. ఇంటర్ ప్రయివేటు కాలేజీలో చదివారు. జేఈఈ అడ్వాన్స్‌లో 1598వ ర్యాంకు సాధించి ఐఐటీ ఢిల్లీలో బీటెక్ పూర్తి చేశారు. 2018లో మొదటిసారి సివిల్స్ రాశారు. ప్రిలిమ్స్‌లో క్వాలిఫై కాలేదు. జీవితంలో మొదటిసారి ఫెయిల్యూర్ వచ్చినా కుంగిపోకుండా తప్పులను సరిదిద్దుకొని 2019, 2020లో ప్రిలిమ్స్ పూర్తి చేసి మెయిన్స్ రాశారు. రెండు మార్కులతో సెకండ్ అటెంప్ట్‌లో ఇంటర్వ్యూ పోయింది. 2021లో ఇంటర్వ్యూకు అవకాశం వచ్చింది. జాతీయస్థాయిలో నిర్వహించే సీఏపీఎఫ్‌లో ఆలిండియాలో 15వ ర్యాంకు సాధించిన సయింపు కిరణ్ ప్రస్తుతం శిక్షణలో ఉన్నారు.

## రాజకీయ క్షేత్రంలో రాముడు

**అయోధ్య పై ఉన్న భక్తి.. భద్రాద్రిపై లేదెందుకు?**
**- భద్రాచలం వైపు కన్నెత్తయినా చూడని మోడీ, షా**
**-అయోధ్య మందిర నిర్మాణానికి వేల కోట్లు**
**- రూ.100 కోట్లు వెచ్చిస్తే భద్రాచలంలో ఎంతో పురోగతి**
**- హెరిటేజ్ సిటీ కాదూ.. రైలుమార్గమూ రాదు..**
**- నేడు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం**

**ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి**




అయోధ్య రామునిపై ఉన్న భక్తి ప్రవత్తులు.. భద్రాద్రి రామునిపై ప్రధాని మోడీకి ఎందుకు లేవని పలువురు భక్తులు ప్రశ్నిస్తున్నారు. భద్రాద్రి రాముడిని ఎందుకింత నిర్లక్ష్యానికి గురిచేస్తున్నారన్న చర్చ నడుస్తోంది. రాముని పేరుతో రాజకీయం చేసేందుకే బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శకుల మాట. ప్రతి ఎన్నికలకు ముందు రాముని పేరుతో రాజకీయం చేయడం.. తద్వారా ఓట్లు రాల్చుకోవడం బీజేపీకి ఆనవాయితీగా మారింది. నిజంగా రామునిపై భక్తి ఉంటే భద్రాచలాన్ని కూడా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత మోడీ ప్రభుత్వంపై లేదా? అనే సందేహాలను రామ భక్తులు వెలిబుచ్చుతు న్నారు. రామాయణ ఇతివృత్తంలోని అనేకం దక్షిణ అయోధ్య భద్రాచలంతో ముడిపడివున్నా ఇక్కడి రాముడు నిర్లక్ష్యానికి గురవడం వెనుక రాజకీయం తప్ప మరో కారణం లేదనే అభిప్రాయం పలువురిలో ఉంది. అయోధ్య ఉన్న ఉత్తరప్రదేశ్‌లో 80 లోక్‌సభ స్థానాలు ఉండటంతోనే అయోధ్య రాముని విరీద భక్తి ప్రదర్శిస్తున్నారనే విమర్శ బీజేపీపై ఉంది. హెరిటేజ్ హెూదా లేదు.. రైలూ రాదు..

భద్రాద్రికి కూడా పౌరాణిక ప్రాధాన్యత చాలానే ఉందని భక్తులు నమ్ముతున్నారు. అయినా భద్రాద్రి విషయంలో కేంద్రం నిర్లక్ష్యం వహిస్తూనే ఉంది. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా వెంకయ్యానాయుడు హయాంలో ప్రాశస్త్యం కలిగిన స్థలాలకు హెరిటేజ్ సిటీ హెూదా ఇచ్చారు. కానీ ఎంతో విశిష్టత కలిగిన వారసత్వ ప్రాంతాల జాబితాలో భద్రాచలానికి చోటు దక్కలేదు. రూ.లక్ష కోట్లతో బుల్లెట్ రైళ్లు, వందే భారత్ రైళ్లు, దేశంలోని పలు నగరాల నుంచి అయోధ్యకు రైళ్లు ఏర్పాటు చేసిన సర్కారు నిజంగా రామునిపై భక్తి ఉంటే ఇంతకాలంగా భద్రాచాలనికి రైలుమార్గం ఎందుకు ఏర్పాటు చేయలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. భద్రాచలానికి కేవలం 5 కి.మీ దూరంలోని పాండురంగాపురం వరకు రైల్వే లైన్ ఉన్నా కనీసం రూ.50 కోట్లు ఖర్చు పెట్టి రైల్వేలైన్ నిర్మించడంలో కేంద్రం నిర్లక్ష్యం ఉందనే విమర్శలున్నాయి.

భద్రాద్రి పరిరక్షణ మరిచి నిర్వీర్యం..!

భద్రాచలం పరిరక్షణ మరిచిన కేంద్ర ప్రభుత్వం చివరకు దాని నిర్వీర్యంలో భాగస్వామవుతోంది. రామాలయం తెలంగాణలో ఉండగా సుమారు వెయ్యి ఎకరాల రామాలయ భూములను, పోలవరం ముంపులో లేనప్పటికీ ఐదు పంచాయతీలను ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చారు. గుండాల, పురుషోత్తపట్నం, పిచ్చుకలపాడు, కన్నాయిగూడెం, ఎటపాక పంచాయతీలను ఆర్డినెన్స్ ద్వారా ఏపీలో కలిపారు. రాముడు తెలంగాణలో.. రామాలయ భూములు ఆంధ్రాలో ఉండటం వల్ల కనీసం చెత్త డంపింగ్‌కు కూడా స్థలం లేని దుస్థితి. అర్ధచంద్రాకృతిలో రెండుగా ఉన్న భద్రాచలంలో ఓవైపు గోదావరి, మరోవైపు ఆంధ్రప్రదేశ్ భూములున్నాయి. ఫలితంగా భద్రాచలంలో డంపింగ్‌యార్డు సైతం ఏర్పాటు చేసుకోవడానికి స్థలం లేదు. దీనివల్ల భద్రాచలం పట్టాణాభివృద్ధి శాశ్వతంగా భూస్థాపితం అయింది. ఈ నేపథ్యంలో రామభక్తులకు నిలువ నీడలేకుండా చేసింది మోడీ ప్రభుత్వం కాదా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. స్థలం లేని కారణంగా కొత్తగూడెం జిల్లా కేంద్రాన్ని భద్రాచలంలో కాకుండా పాల్వంచలో ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

నాటి బీఆర్ఎస్ పాలకులది సైతం అదే తీరు..

గత బీఆర్ఎస్ పాలకులు సైతం భద్రాచలం విషయంలో నిర్లక్ష్యాన్నే సాగించారు. హైదరాబాద్ సమీపంలో ఉన్న యాదాద్రి లక్ష్మీనృసింహస్వామి ఆలయాన్ని పునర్నిర్మించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. రాముడు కొలువుదీరిన భద్రాచలంపై ఏమాత్రం శ్రద్ధ పెట్టలేదు. తానీషా ప్రభువు కాలం నుంచి ఆనవాయితీగా వస్తున్న ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాల సమర్పణ విషయంలోనూ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు చిన్నచూపే చూశారు. కేవలం ఒక్కసారి మాత్రమే పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు కేసీఆర్ సమర్పించడం గమనార్హం. రూ.వంద కోట్లు అని ఒకసారి, రూ.వెయ్యి కోట్లు అని మరోసారి హామీ ఇచ్చిన కేసీఆర్ భద్రాచలం అభివృద్ధికి ఒక్క పైసా కేటాయించిన దాఖలాలు లేవు. అమిత్‌షా, మోడీ ఎన్నో సార్లు రాష్ట్రానికి వచ్చారు. ఒక్కసారైనా భద్రాచలం వచ్చారా? అనే ప్రశ్నలు స్థానిక రామభక్తులు లేవనెత్తుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో బుధవారం నిర్వహించే శ్రీ సీతారాముల కళ్యాణానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు ఇప్పటికే విచ్చేశారు.

భద్రాచలం రాజకీయంగా ఉపయోగపడదనే..

మిడియం బాబూరావు, మాజీ ఎంపీ, ఆదివాసీ నాయకులు

భద్రాచలం రాజకీయంగా ఉపయోగపడదనే బీజేపీ నిర్లక్ష్యం చేస్తోంది. అయోధ్య ఉన్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో మొత్తం 80 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. కేంద్రం భద్రాచలానికి పర్యాటక క్షేత్రంగా లేదా హెరిటేజ్ పట్టణంగా నిధులు ఇవ్వవచ్చు. రావణుడు ఏలిన శ్రీలంకలో రామాయణ సర్క్యూట్ పెట్టి పర్యాటకులను ఆకర్షిస్తుంటే భద్రాచలాన్ని ఎందుకు టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేయకూడదో ఆలోచించాలి. కేంద్రానికి ఆదివాసీలు, ఆదివాసీ సంస్కృతులు అక్కర్లేదు. వాళ్లు నిజంగా రామభక్తులు కాదు.. రాజకీయం కోసమే రామున్ని వాడుకుంటున్నారు. వేల కోట్లు వెచ్చించి అయోధ్య రామాలయాన్ని నిర్మించిన కేంద్రం రూ.వంద కోట్లు పెట్టి భద్రాచలాన్ని అభివృద్ధి చేయలేదా..?

## నెత్తురోడిన బస్తర్

**- ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్**
**- 29 మంది మావోయిస్టులు హతం**

– మృతుల్లో అగ్రనేత శంకరరావు?
–ముగ్గురు బీఎస్ఎఫ్ జవాన్లకు గాయాలు

దండకారణ్యం కాల్పులతో దద్దరిల్లుతోంది. ఛత్తీస్‌గఢ్‌లో ఎటు చూసినా భద్రత బలగాలే..కూంబింగ్ ఆపరేషన్లతో పచ్చని అడవుల్లో రక్తం ఏరులైపారుతోంది. సార్వత్రిక ఎన్నికలకు మూడు రోజులకు ముందు..ఏకంగా 29 మంది మావోయిస్టులు హతం కావటం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు అడవిలో ఎప్పుడు ఏం జరుగుతుందో..ఎక్కడ నుంచి తూటాలు వస్తాయో..తెలియక అడవి బిడ్డలు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ఎదురు కాల్పుల పేరిట నరమేధం జరుగుతోందని, ఈ రక్త చరిత్రను ఆపాలని పౌరసంఘాలు, మేధావి వర్గాలు ఆందోళనవ్యక్తం చేస్తున్నారు.

–చర్ల

లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌కు మూడు రోజుల ముందు ఛత్తీస్‌గఢ్‌లో మంగళవారం భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఎదురు కాల్పుల్లో 29 మంది మావోయిస్టులు హతమయ్యారు. బిఎస్ఎఫ్ ఇన్స్‌పెక్టర్, ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. మావోయిస్టులకు గట్టి పట్టున్న బస్తర్ జిల్లాలో ఈ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. మృతుల్లో మావోయిస్టు అగ్రనేత శంకరరావు కూడా ఉన్నారని తెలుస్తోంది. ఆయన తలపై రూ.25 లక్షల రివార్డు ఉంది. బస్తర్‌లో ఈ నెల 19న, కాంకర్‌లో 26న పోలింగ్ జరగాల్సి ఉంది. ఎన్నికల దృష్ట్యా బస్తర్ జిల్లాలో ఇటీవల 60 వేల మంది భద్రతా సిబ్బందిని మోహరించారు. ఇంటెలిజెన్స్ నివేదికల ఆధారంగా సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్), జిల్లా రిజర్వ్ గార్డ్ (డీఆర్జీ) బృందాలు సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టాయి. గాలింపు కొనసాగుతుండగానే మావోయిస్టులు కాల్పులు జరిపారని, తమ దళాలు వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టాయని బీఎస్ఎఫ్ ప్రతినిధి ఒకరు తెలిపారు. ఎన్‌కౌంటర్ అనంతరం ఇన్స్‌పెక్టర్ జనరల్ సుందర్‌రాజ్ పాత్రికేయులతో మాట్లాడుతూ సంఘటనా స్థలాన్ని పరిశీలించగా 29 మంది మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయని చెప్పారు. ఎన్‌కౌంటర్ స్థలంలో పెద్ద ఎత్తున ఆయుధాలు, పేలుడు పదార్థాలు కూడా లభ్యమయ్యాయని తెలిపారు. ఎదురు కాల్పుల్లో గాయపడిన జవాన్లకు ప్రమాదమేమీ లేదని, మెరుగైన చికిత్స కోసం వారిని విమానంలో తరలించామని అన్నారు. ఎన్‌కౌంటర్ స్థలం నారాయణ్‌పూర్ జిల్లాలోని అబూజ్‌మఢ్, మహారాష్ట్రలోని గడ్చిరోలి, ఉత్తర బస్తర్ ప్రాంతాలకు కూడలి అని సుందర్‌రాజ్ చెప్పారు. సంఘటనా స్థలంలో మావోయిస్టు సీనియర్ నాయకులు లలిత, శంకర్ రావు, రాజు ఉన్నట్లు తమకు సమాచారం ఉందని, దాని ఆధారంగానే డీఆర్జీ, బీఎస్ఎఫ్ సంయుక్త దళాన్ని అక్కడికి పంపామని వివరించారు. మావోయిస్టుల ఉత్తర బస్తర్ డివిజన్‌లో శంకరరావు, లలిత డివిజనల్ కమిటీ సభ్యులుగా పనిచేస్తున్నారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఎన్‌కౌంటర్ మృతుల్లో వీరు కూడా ఉన్నారని తెలిసింది. ఛోటే బెత్రియా పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. సంఘటనా స్థలం నుండి మూడు ఎస్ఎల్ఆర్ రైఫిల్స్, ఒక ఏకే రైఫిల్, రెండు పిస్టల్స్, రెండు ఇన్సాస్ రైఫిల్స్, రెండు 303 రైఫిల్స్ వంటి ఆయుధాలు, పేలుడు పదార్థాలను భద్రతా దళాలు స్వాధీనం



చేసుకున్నాయని అధికారులు తెలిపారు. బినగుండ, దాని పరిసర ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలు ఉన్నాయన్న సమాచారంతో డీఆర్జీ, బీఎస్ఎఫ్ దళాలు సోమవారం రాత్రే గాలింపు చర్యలు ప్రారంభించాయి. 'బినగుండ ప్రాంతంలో ఉత్తర బస్తర్ డివిజనల్ కమిటీకి చెందిన మావోయిస్టులు ఉన్నారని మాకు కచ్చితమైన సమాచారం వచ్చింది. ఈ నెల 5వ తేదీ నుండి ఆ ప్రదేశంలోనే వారు శాశ్వత శిబిరాన్ని ఏర్పాటు చేసుకున్నారు' అని బీఎస్ఎఫ్ వర్గాలు చెప్పాయి.

రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు జరుగుతున్న సమయంలో గత సంవత్సరం నవంబర్ 7వ తేదీన పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు సిబ్బంది వెళుతుండగా మావోయిస్టులు పేలుడు పదార్థాలతో దాడి చేశారు. ఈ ఘటనలో పోలింగ్ సిబ్బందికి ఎస్కార్టుగా వెళుతున్న ఓ జవాను తీవ్రంగా గాయపడి చనిపోయాడు. ఈ పేలుడులో ఇద్దరు పోలింగ్ సిబ్బంది కూడా గాయపడ్డారు. ఈ సంవత్సరం భద్రతా దళాలు మావోయిస్టు వ్యతిరేక కార్యకలాపాలను ముమ్మరం చేశాయి. ఇప్పటి వరకూ 50 మంది కిపైగా మావోయిస్టులను హతమార్చాయి. ఈ ఏడాది జరిగిన మావోయిస్టు హింసలో 18 మంది పౌరులు, ఆరుగురు భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు.

# ఆత్మీయ సమ్మేళనాలలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకులు కూన శ్రీ శైలం గౌడ్

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న బుసిరెడ్డి పాండురంగారెడ్డి




ప్రజ గొంతుక ప్రతి నిధి నక్కల లింగా రెడ్డి

నల్గొండ జిల్లా, నిడమనూరు మండలం తుమ్మడం శ్రీ సహస్ర లక్ష్మీ ఫంక్షన్ హాల్, నందు డొక్కలబావి తండా గ్రామ వాస్తవ్యులు అయినటువంటి సపావత్ కృష్ణ-సువర్ణ ల పుత్రుడు శ్రీ శ్రేయాన్ష్ మొదటి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఈ కార్యక్రమంలో భాగంగా బుసిరెడ్డి పాండురంగారెడ్డి శ్రేయాన్ష్ ని ఆశీర్వదించడం జరిగింది.వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి,మాజీ యంపిపి తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి,కలసాని చంద్రశేఖర్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, అబ్దుల్ కరీం,వివియస్ ప్రసాద్, కోమటి మధు,వంగాల భాస్కర్ రెడ్డి,గజ్జల శివానంద రెడ్డి,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం వద్ద రెండో బ్రిడ్జిని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా

ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి



భద్రాచలం వద్ద రెండో బ్రిడ్జిని ప్రారంభించిన కలెక్టర్ భద్రాచలం గోదావరి నదిపై నిర్మించిన రెండవ వంతెనను జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, ఎస్పీ సోమవారం మధ్యాహ్నం లాంఛనంగా ప్రారంభించారు. 2014లో అప్పటి రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వంతెనకు శంకుస్థాపన చేశారు. పదేళ్లుగా నిర్మిస్తున్న ఈ వంతెనను శ్రీరామనవమి నాటికి ప్రారంభిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. వంతెనను రూ. 100 కోట్ల వ్యయంతో 2 కి.మీ పొడవునిర్మించారు.

## అనాధ శవానికి పేరూరు గామ ప్రజలు అంతిమ దహన సంస్కారం





ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకీర్ నాగార్జున సాగర్ నియోజక వర్గం పేరూరు

ఊరంతా ఆయనకు బంధువులే

కడసారి వీడ్కోలు పలికి రుణం తీర్చుకున్న గ్రామం

నల్లగొండ జిల్లా అనుమల మండలం పేరూరు గ్రామంలో నా అన్నవారు లేకున్నప్పటికి గత 30 సంవత్సరాలుగా మోహన్ రావు నివాసం ఉంటుండు.పేరూరు గ్రామ ప్రజలతో అవినాభావ సంబంధంగా ఊర్లో వారిని వరుసలు పెట్టి అమ్మానాన్న ,అన్నా, వదిన ,అక్క ,బావ, తమ్ముడు ,చెల్లి ,అని ప్రేమగా పలకరిస్తూ ఆత్మీయత పొందాడు.

మోహన్ రావుకు ఆస్తిపాస్తులు లేవు. ఎక్కడి నుంచి వచ్చాడో. గత 30 సంవత్సరాల నుండి ఇక్కడే జీవనం సాగించాడు.ఒక తప్పు కూడా చేయలేదు. ఆకలైనప్పుడు అమ్మ అని ఇంటి దగ్గర రావడం పైసలు అవసరం ఉంటే అడుక్కోవడం తప్ప ఇతర ఏ అలవాటు లేదు.సాదాసీదా జీవనంతో అందరితో కలిసి మాట్లాడే వారు.

అటువంటి మనిషి నేడు మరణించడం చాలా బాధాకరం.మన గ్రామ ప్రజలందరూ మోహన్ రావు అంతిమ యాత్రకు సహాయ,సహకారం అందించడం అదృష్టం గర్వకారణం

## అంగన్వాడీ సెంటర్లలో గ్రాడ్యుయేషన్ డే

ప్రజా గొంతుక న్యూస్/ షేక్ షాకీర్/ నాగార్జున సాగర్ నియోజక వర్గం



నల్లగొండ జిల్లా అనుముల మండలం అనుముల ప్రాజెక్టు హాలియా సెక్టార్ పరిధిలోని పేరూరు,హలియ.4 అంగన్వాడి సెంటర్ పరిధిలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా,ఏసిడిపిఓ సువర్ణ,సూపర్వైజర్ రమాదేవి,మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు బాల్యారాంబదశ విద్య ప్రోగ్రెస్స్ కార్డు ప్రాముఖ్యత పిల్లల పేరెంట్స్ కు వివరించడం జరిగింది పూర్వ ప్రాథమిక విద్యా ద్వారా శారీరక సాంఘిక,మానసిక, భాషా, భావోద్వేగాభివృద్ధి,మేధో వికాసం జరుగుతుంది , ఈ బాల్యారంభవిద్య ద్వారా పిల్లల్లో అభివృద్ధి నైపుణ్యాలు గుర్తించి వారికి ప్రతి మూడు నెలలకు ఒకసారి అభివృద్ధినీ పరిశీలించి స్టార్స్ ఇవ్వడం జరుగుతుంది పిల్లలు నేర్చుకున్న నైపుణ్యాలను పేరెంట్స్ ముందు ప్రదర్శించడం జరుగుతుంది,పిల్లలకు మంచి అలవాట్లు,బడి మానివేతను తగ్గించడం, పూర్వ ప్రాథమిక విద్య ద్వారా పిల్లలకు నేర్పించడం జరుగుతుంది,తదుపరి పిల్లల యొక్క బరువు ఎత్తు తీసి వాళ్ల పోషణ స్థాయిని గ్రోత్ కార్డులలో చూపించి తల్లులకు వివరించడం జరిగింది,ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ వనజకుమారి,విజయ లక్ష్మి,మంగమ్మ,సోనిబేగం,పిల్లల పేరెంట్స్ పాల్గొనడం జరిగింది

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కుత్బుల్లాపూర్ జీడిమెట్ల డివిజన్ లకు సంబంధించి సంక్షేమ సంఘాలు, కులసంఘాల ఆత్మీయ సమావేశం కల్పనా సొసైటీ లోని గుజరాతి కమ్యూనిటీ హల్, సుచిత్ర టిఎన్ఆర్ గార్డెన్లలో వేరు వేరుగా జరిగింది.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్,మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావ్ లతో కలిసి పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలపరిచిన మల్కాజ్గిరి అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కుల సంఘాలు,సంక్షేమ సంఘాలను శ్రీశైలం గౌడ్ కోరారు.మల్కాజ్ గిరి కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని ఇప్పటి వరకు బీఆర్ఎస్, బీజేపీ లు ఇక్కడ గెలవలేదని ఈ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ గెలుస్తుందని అన్నారు.

బూత్ స్థాయిలో ప్రతి కార్యకర్త సమిష్టిగా పనిచేసి ముఖ్యమంత్రికి మల్కాజ్ గిరి స్థానాన్ని కానుకగా ఇవ్వాలన్నారు. పలువురు నాయకులు బీజేపీ నుండి కాంగ్రెస్ లో చేరగా వారికి సునీతా మహేందర్ రెడ్డి , శ్రీశైలం గౌడ్ పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కేఎం ప్రతాప్, నియోజకవర్గ కోఆర్డినేటర్ బంద్రు శోభారాణి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శిలు నర్సారెడ్డి భూపతి రెడ్డి , కందాడి జోష్ణ శివారెడ్డి , సొంటి రెడ్డి పున్నారెడ్డి , జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్ లక్ష్మి , డివిజన్ అధ్యక్షులు, ఇంచార్జులు, జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పలు సంక్షేమ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## హస్తం గూటికి మరో బిఆర్ఎస్ కౌన్సిలర్



ప్రజాగొంతుక హుజురాబాద్ / జమ్మికుంట

హుజురాబాద్ లో గులాబీ పార్టీ నుండి మెల్లమెల్లగా ఒక్కొక్క లీడర్ జారుకుంటుంన్నారు.ఇప్పటికే పలువురు అధికారం లో ఉన్న నాయకులు బిఆర్ఎస్ పార్టీ ని వీడి కాంగ్రెస్ లో చేరగా,తాజా గా జమ్మికుంట పట్టణానికి చెందిన కౌన్సిలర్ శ్రీపతి నరేష్ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.హైదరాబాద్ లో హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఓడితల ప్రణవ్ బాబు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లోని ఆహ్వానించారు.ఈ సందర్భంగా శ్రీపతి నరేష్ మాట్లాడుతూ తన చేరికకు సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్,మానకొండూర్ ఎమ్మెల్యే,కరీంనగర్ డీసీసీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రణవ్ బాబు,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సాయిని రవి, పత్తి కృష్ణా రెడ్డి,గూడెపు సారంగపాణి, దేశిని కోటిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన డాక్టర్ తెల్లం



ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

భద్రాచలంలో శాంతి నగర్ కాలనీ నందు శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణం మహెూత్సవము సందర్భంగా దాసరి వెంకటనారాయణ హారతి దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా ప్రారంభించారు. భద్రాచలం వచ్చిన రామ భక్తులకు అన్నదానం నిర్వహించిన దాసరి వెంకటనారాయణ కుటుంబానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి రమేష్ గౌడ్, హరీష్, యలమంచిలి చిన్ను తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేద్దాం..!

కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అల్వాల రమేష్

ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం



చామల్ల కిరణ్ కుమార్ రెడ్డి ని ఎంపీగా గెలిపిస్తాం అని

కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అల్వాల రమేష్, అన్నారు.జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల నాయకులు అల్వాల రమేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల్ల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించి ,కాంగ్రెస్ కార్యకర్తలు అందరం భువనగిరి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన గ్యారెంటీ ఆరు పథకాలే కాంగ్రెస్ ను ఆశీర్వదిస్తారని,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆరోగ్యశ్రీ, పెంపు ప్రతి ఇంటికి కరెంటు బిల్లు ఫ్రీ, ఉచిత గ్యాస్, ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి మరియు త్వరలో రైతు రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం హర్షించదగ్గ విషయమని ఈ పథకాలే కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయని అన్నారు.

## 50. ఆకుల తునికాకు కట్టకు 5.రూపాయల గిట్టుబాటు ధర చెల్లించాలి.




ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

చర్ల. చర్ల స్థానిక %జూ×% పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి నూప.పోతయ్య అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న %జూ×% రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వేసవిలో మూడవ పంట అయిన తునికాకు పంట వేసవి వచ్చిందంటే మే నెల మొదటి వారంలో ఆదివాసి ఆదివాసి యేతర గ్రామీణ పేదలు అడవి బిడ్డలు తునికి.ఆకు సేకరించడం ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకోవడం జరుగుతుందని ఎండని సైతం లెక్కచేయకుండా చెట్లు, పుట్టలు,గుట్టలు ఎక్కి అడవి జంతువుల భారి నుంచి తప్పించుకొని తునిగాకు సేకరించడం అంటే ప్రాణాలతో చెలగాటమే అన్నారు అయినా ఆదివాసులు ఇతర పేదలు బ్రతుకు దేరువు కోసం తునికి ఆకు సేకరించాల్సి వస్తుందని ఇంత కష్టపడి తునికి ఆకు సేకరిస్తే సరైన గిట్టుబాటు ధర లేక ఆదివాసులు నష్టపోతున్నారన్నారు. కానీ తునికాకు కొనుగోలు చేసే గుత్తేదారుల కాంట్రాక్టర్లు మాత్రం కోట్లకు పడగలేత్తుతున్నారని తునికి ఆకు సేకరణలో ఆదివాసులు క్రూర మృగాల దాడిలో గాయపడి మరణిస్తున్న వారికి మాత్రం ప్రభుత్వం గానీ గుత్తేదారులు గాని సరైన నష్టపరిహారం చెల్లించడం లేదని హెచ్చరించారు 50. ఆకుల తునికి ఆకు కట్టకు గిట్టుబాటు ధర కల్పించకుండా ఆదివాసులను నిలువునా మోసం చేస్తూ ఉన్నారని తునికి ఆకు ఆదివాసులు కోయకపోతే బీడీ పరిశ్రమలు మూతపడతాయని దీని దృష్టిలో పెట్టుకొని 50 ఆకుల తునికి ఆకు కట్టకు కనీసం 5. రూపాయల కిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు తునికాకు సేకరణలో అడవి జంతువుల బారినపడి గాయపడిన వారికి 2 లక్షల రూపాయలు మరణించిన వారికి 5.లక్షల రూపాయలు చెల్లించాలని అన్నారు కొన్ని ప్రాంతాల్లో ఇప్పటివరకు ఇవ్వని తునికాకు బోనస్ ని వెంటనే చెల్లించాలని అన్నారు.

## టైం స్కూల్ కిండర్ గార్డెన్ గ్రాడ్యుయేషన్ వేడుకలకు హాజరైన బుసిరెడ్డి పాండురంగారెడ్డి




ప్రజా గొంతుక న్యూస్/ షేక్ షాకీర్ /నాగార్జున సాగర్ నియోజక వర్గం /హాలియా

నల్లగొండ జిల్లా అనుముల మండలం హాలియ మున్సిపాలిటీ పరిధిలో గల టైం పాఠశాలలో కిండర్ గార్డెన్ గ్రాడ్యుయేషన్ వేడుకలను పాఠశాల డైరెక్టర్ మంద నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా బుసిరెడ్డి పాండురంగారెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా కిండర్ గార్డెన్ చదివే విద్యార్థులకు బుసిరెడ్డి పాండురంగారెడ్డి చేతుల మీదుగా గ్రాడ్యుయేషన్ పట్టాలు అందించడం జరిగింది.విద్యార్థిని, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు,నృత్యాలతో అలరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కత్తి కోటిరెడ్డి,మంద నర్సిరెడ్డి,రాజేష్,రవీందర్ రెడ్డి,తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి,గజ్జల శివానంద రెడ్డి,గజ్జల నాగార్జున రెడ్డి,వంగాల భాస్కర్ రెడ్డి,పాశం శ్రీనివాస రెడ్డి, అబ్దుల్ కరీం,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు,పిల్లల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నను రాజు ను చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

- రైతు సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది
- ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న సిఎం రేవంత్ రెడ్డి
- డీసీసీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

రైతు సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని జనగామ డీసీసీ అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతవారం జనగామ వ్యవసాయ మార్కెట్ లో జరిగిన సంఘటనపై మేము వెంటనే స్పందించి వ్యవసాయ మార్కెట్ ను,ధాన్యాన్ని పండించిన రైతులను మరియు అధికారులను పిలిపించి జరిగిన సంఘటన పై పూర్వపరాలు తెలుసుకుని బాధ్యులైన అధికారి పై చర్యలు తీసుకోవాలని చెప్పడంతో వెంటనే చర్యలు తీసుకుని ఆ రోజు నుండి అధికారులు నిరంతరం మార్కెట్ యార్డులో ఉంటూ రైతులు పడుతున్నటువంటి ఇబ్బందులపై స్పందిస్తూ కనీస మద్దతు ధర ఇప్పిస్తున్నందుకు కృతజ్ఞత తెలియజేస్తున్నాం అన్నారు.అలాగే రైతులకు కూడా 17 శాతం లోపు మాయిశ్చరైజింగ్ ఉండే విధంగా చూసుకోవాలని కనీస మద్దతు ధర,శ్రమకు తగ్గ ఫలితాన్ని పొందే విధంగా ఇటు మార్కెటు సిబ్బందికి,అధికారులకు సహకరించే విధంగా ఉండాలని ఈ సందర్భంగా సూచించారు.వచ్చే వర్షాకాల సీసన్ నుండి వరి ధాన్యానికి క్వింటాల్ కు అదనంగా 500 రూపాయలు బోనస్ కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని,అలాగే ఆగస్టు 15 నుండి రెండు లక్షల రూపాయల రుణమాఫీని కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ప్రకటించారన్నారు.అట్టి విషయంలో ఇచ్చిన మాట తప్పకుండా రైతుల సంక్షేమం కోసం పాటుపడుతున్న ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.గత ప్రభుత్వాలు చేసినటువంటి అప్పులను తీర్చుతూ,అప్పుల భారాన్ని మోస్తూ నేడు రైతు సంక్షేమానికి పాటు పడుతున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు ఈనాడు రైతుల



శ్రమదోపిడి జరగకుండా హామీలను నెరవేరుస్తూ ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ప్రజాస్వామ్యానికి ప్రాణం పోయాలని ఈ సందర్భంగా రైతులకు పిలుపునిచ్చారు.



**చిన్ననాటి మిత్రుడు గొర్ల కుమార్ పుట్టినరోజు సందర్భంగా బాల్యమిత్రుడు దేవరకొండ బలరాం వారి తోటి స్నేహితులు మరియు మిలియన్ మార్చ్ కుటుంబ సభ్యుల తరపున హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు..**

# నవత ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని తాసిల్దార్ కార్యాలయం పక్కన, చలివేంద్రం , ఎమ్మార్వో వేముల రాజ్ కుమార్, సిఐ చంద్రమోహన్ ల ,చేతుల ప్రారంభం

అన్నదానం, రక్తదానం, వస్త్ర దానం, చేయడం చూస్తాం

కానీ అన్నిటికంటే ముఖ్యమైనది వేసవి ఏప్రిల్ మే నెలలో మంచినీటి దానం అన్నిటికంటే ముఖ్యమైనది చలివేంద్రాల ద్వారా ప్రజల దాహార్తిని తీర్చడం కూడా ఒక గొప్ప కార్యక్రమ మని

నెక్కొండ మండల కేంద్రంలోని తాసిల్దార్ సెంటర్లో నవత ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలి వేంద్రాన్ని ప్రారంభించిన తహసిల్దార్, వేముల రాజ్ కుమార్ ,సిఐ చంద్రమోహన్ . ముఖ్య అతిథులుగా విచ్చేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ వేసవిలో ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని. మండల కేంద్రానికి వివిధ పనులపై వచ్చే ప్రయాణికులకు దాహార్తిని తీర్చడం మంచి కార్యక్రమమని ఉదయం ఇంటి నుండి రోడ్లపైకి వచ్చి ఆటోలు నడుపుకొని కుటుంబాన్ని పోషిస్తూ జీవనం కొనసాగిస్తున్న ఆటో డ్రైవర్లు ఇలాంటి కార్యక్రమం చేయడం చాలా గొప్ప విషయం మని కొనియాడారు ,

నవత ఆటో యూనియన్ మండల అధ్యక్షులు మోడం సురేష్, మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి ఆటో ప్రయాణికులకు వివిధ పనుల కొరకు వచ్చే ప్రజలకు మంచినీటి సౌకర్యం కలిగించడం మాకు చాలా సంతోషంగా



ఉందని అదేవిధంగా పిలవగానే వచ్చిన అతిథులకు స్థానిక ఎమ్మార్వో వేముల రాజ్ కుమార్, సీఐ చంద్రమోహన్ ,ఎస్సై మహేందర్ లకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు శ్రీరంగం శ్రీనివాస్ , లింగగిరి సూరిపల్లి ,దీక్షకుంట, పెద్ద కోరుపోలు, గుండ్రపల్లి, ఆటో అడ్డాల అధ్యక్ష కార్యదర్శులు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉచితంగా మజ్జిగ పంపిణీ



ప్రజా గొంతుక /తరిగొప్పుల మండలం

జనగామ జిల్లా ,తరిగొప్పుల మండల కేంద్రంలో మండు వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మండల కేంద్రానికి చెందిన చెన్నూరి మహిపాల్ ఆధ్వర్యంలో ఉచితంగా చల్లని మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆర్ఎస్ టిఫిన్ సెంటర్ ఎదురుగా ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించి ప్రజలకు, వాహనదారులకు, పాదచారులకు మజ్జిగ అందజేశారు. వేసవిలో విపరీతంగా కాస్తున్న ఎండలు, పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో రోడ్డుపై ప్రయాణిస్తున్న ప్రజలకు ఉపశమనం కలిగించాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించారని మహిపాల్ తెలిపారు. వేసవి తపానికి తట్టుకోలేక ప్రజలు చల్లటి మజ్జిగ తాగేందుకు బారులు తీరారు. కార్యక్రమంలో తనకు తోడుగా ఉండి, విజయవంతంగా నడిపించిన వారందరికీ మహిపాల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్వతం పోలు, చెన్నూరి సురేష్, రమేష్, సామ్యూల్, సందీప్, రిపోర్టర్ రమేష్, శేఖర్, నవీన్, సంజీవ, జాన్సన్, మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచపటంలో భారత్ విశ్వగురు మోడీ తోనే సాధ్యం

-బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు డా.ఆరుట్ల దశమంత్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

ప్రపంచ పటంలో భారత్ విశ్వగురు మోడీ తోనే సాధ్యం అని బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు డా.ఆరుట్ల దశమంత్ రెడ్డి అన్నారు.భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి బూర నరసయ్య గౌడ్ కి మద్దతుగా మంగళవారం జనగామ పట్టణంలో ఇంటింట ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా స్టేషన్ రోడ్డులో వెజిటేబుల్ మార్కెట్,ధర్మశాల రోడ్,స్టేషన్ రోడ్డు ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత రెడ్డి,బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త లు మాట్లాడుతూ నరేంద్ర మోడీ పాలన చూసి మూడోసారి నరేంద్ర మోడీ కి ప్రధానిగా అవకాశ కల్పించాలని మోడీ ప్రభుత్వంలో భువనగిరి పార్లమెంటు నుండి బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ఉండాలని అందుకోసం కమలం గుర్తుకు ఓటు వేస్తూ భారీ మెజార్టీతో గెలిపియాలని దేశ భద్రత కోసం మీ పిల్లల భవిష్యత్తు కోసం గతంలో మోడీ చేసిన అభివృద్ధిని చూసి 370 ఆర్టికల్,రామ మందిరం,సైనికుల విషయంలో చూపిన శ్రద్ధగాని కరోనా టైంలో మోడీ ఫ్రీ టీకాలు,ఫ్రీ రేషన్ బియ్యం,ప్రపంచ దేశాల్లో భారత్ ను విశ్వగురు గా నిలుపుతున్న మోడీ కి మద్దతు ఇవ్వాలని కోరారు.ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశము ఐదో స్థానంలో ఉండడానికి గల కారణమైన మోడీ ని మళ్లీ గెలిపిస్తే భవిష్యత్తులో మూడో స్థానంలో ఉంటుందని దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్,జిల్లా ప్రధాన



కార్యదర్శి సౌద రమేష్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పజ్జూరి లక్ష్మీ నరసయ్య,నాయకులు పిట్టల సత్యం,దేవర ఎల్లయ్య,డాక్టర్ పెద్ది శశిధర్ ,అవధూత నర్సయ్య,బూడిద రవి,పానుగంటి శ్రీనివాస్,హనుమంతరావు,వీరలింగం,కిషోర్ తదిరులు పాల్గొన్నారు.

## బూర నర్సన్న గెలుపు కోసం బీజేపీ ఇంటింటి ప్రచారం



ప్రజా గొంతుక న్యూస్/జనగామ రూరల్:

మండలం లోని వడ్లకొండ,సిద్దెంకి గ్రామాలలో భువనగిరి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం బీజేపీ నుండి లాబర్తి పొందిన లబ్ధిదారులను కలిసి బీజేపీ కి ఓటు వేయాలని బీజేపీ నేతలు కోరడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీని మూడోసారి గెలిపించుకోవాల్సినబాధ్యత మనందరి పైన ఉందని ప్రధానమంత్రినరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు పల్లె పట్నం అని తేడాలేకుండా ప్రతి గ్రామంలో పేద మధ్యతరగతి ప్రజలకు చేరాయని,కరోనా కష్టకాలంలో దేశాన్ని కాపాడుకున్న

గొప్ప మహా నాయకుడు మోడీ అని,ఏ దేశం చేయని విధంగా ఉచిత కరోనా టీకాను ఇప్పించిన ఘనతప్రధానమంత్రి నరేంద్ర మోడీదే అన్నారు.కరోనా నుండి నేటి వరకు ఉచిత రేషన్ బియ్యం తో పాటు ఇంకో 5 సంవత్సరాల వరకు పేదలకు ఉచితంగా రేషన్ బియ్యం పంపిణీ చేస్తానన్న గొప్ప స్వాప్నికుడు మోడీ అని వివరించారు.ఆయన ఆలోచన విధానాల వల్లే నేడు ప్రపంచంలోనేభారతదేశం అభివృద్ధిలో అగ్రగామిగా నిలిచిందని,బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తూ ఆయన విశ్రాంతి లేకుండాపనిచేస్తున్నారని అలాంటి నాయకుడు మనకు దొరకడం అనేది మన దేశ ప్రజల అదృష్టమని మళ్లీ ముచ్చటగా మూడోసారీ

నరేంద్ర మోడీని ప్రధానమంత్రి చేయాల్సిన బాధ్యత మన అందరి పైన ఉన్నదని ఆయన అన్నారు.పార్టీలకతీతంగా నరేంద్ర మోడీ అభివృద్ధిని కొనియాడుతున్నారని ప్రతి ఒక్కరూ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డా.బూర నర్సయ్య గౌడ్ ను గెలిపించి మోడీని ప్రధానిని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నామాల మహేందర్ గౌడ్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు దండెబోయిన కుమార్,ఓబీసీ మోర్చ మండల అధ్యక్షుడు బిజ్జ రమేష్,శ్రీశైలం,శ్రీనివాస్,కమలాకర్ రాజు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్ ప్రభుత్వం



బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్

ప్రజా గొంతుక/ మర్రిగూడ ప్రతినిధి నక్క సిరియాళ

ఎన్నికల హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంటు సీట్లు ఎలా గెలుస్తాయని బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్లమెంటు 12 సీట్లు గెలుస్తాయి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలల్లో రైతు రుణమాఫీ కానీ, రైతు బంధు కానీ, నిరుద్యోగ భృతి రూ. 5000 కానీ, మహిళలకు రూ 2500/- కానీ, గ్యాస్ సిలిండర్ 500 కే అని ఇలాంటి హామీలు ఎన్నో తుంగలో తొక్కేసి మళ్లీ ఎలక్షన్లో ముందుకు వస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెప్తారని బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ అన్నారు.

## మత్తు పదార్థాల నిర్మూలన పోస్టర్ ఆవిష్కరించిన నెక్కొండ పోలీస్



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతిని

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గంజాయి కల్తీకల్లు నిర్మూల పోస్టర్స్ ను మంగళవారం ఆవిష్కరించిన నెక్కొండ సిఐ చంద్రమోహన్, ఎస్సై మహేందర్ , ఈ సందర్భంగా వారు మాట్లాడుచు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ముద్రించిన పోస్టర్ల ద్వారా ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని పోలీసులకు ఎవరైనా గంజాయి పండించిన, అమ్మిన, నాకు సారా , అమ్మిన కొన్న, తెలిసిన ఎడల పోస్టర్ పై ఉన్న నంబర్ లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, ఇచ్చిన వ్యక్తుల పేర్లు గొప్యం గా ఉంచుతామని వారు అన్నారు. యువత ఇలాంటి వ్యసనాలకు బానిసలై ఎంతో భవిష్యత్తు ఉన్న వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని , ఈ విష సంస్కృతిని నిర్మూలిద్దామని ప్రజలందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పోస్టర్లను మండల కేంద్రంలోని ప్రధాన కూడళ్లలో బస్టాండ్ , రైల్వే స్టేషన్ ,సినిమా థియేటర్ , ఆటో కూడళిలలో ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన ఐఎన్.టిఎస్.ఓ పరీక్ష.

లాప్ ట్యాఫ్,స్మాట్ వాచ్ లు సొంతం చేసుకున్న విద్యార్థులు.

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి



షాద్ నగర్:విద్యార్థులు చదువుతో పాటు ఉత్తమ ప్రతిభ కనరిభస్తే ఉత్తమ విద్యార్థులుగా అవుతారనని అన్నారు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.మంగళవారం పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులకు ఐ ఎన్ టి ఎస్ ఓ. పరీక్షలను నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షలకు నియోజకవర్గం ఎమ్మెల్యే హాజరయ్యారు.ఇందులో భాగంగా ఎనిమిదో తరగతి చదువుతున్న బీ. ఆశ్రిత రాము ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు లాప్టాప్ బహుమతిగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... విద్యార్థులు చిన్నప్పటినుండే ఇలాంటి పరీక్షల్లో ఉత్తమంగా ప్రతిభ ఘనపరిస్తే రాబోయే భవిష్యత్తులో మరింత తయారవ్వడానికి అవకాశాలు ఉంటాయని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చదువుతోపాటు ఇలాంటి పరీక్షలను మరెన్నో నిర్వహిస్తే విద్యార్థుల్లో మంచి ఫలితాలతో పాటు ఎదగడానికి కావాల్సిన లభించినట్లు అవుతుందని తెలిపారు. విద్యతోపాటు అని రంగాల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మల్లంపాటి శ్రీధర్,డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం భాస్కర్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఆనంద్, డి ఎన్ తిరుమల్ రెడ్డి, రీఛార్జ్ వీరేందర్, విజయలక్ష్మి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీ.భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం

యాదాద్రి భువనగిరి ఏప్రిల్ 16 ప్రజా గొంతుక ప్రతినిధి

భువనగిరి సాయి కన్వెన్షన్ లో భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం హాజరైన భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి , భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ,ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య , జిల్లా అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి కుంభం కీర్తి రెడ్డి ,మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి మండల అధ్యక్షులు ,పట్టణ అధ్యక్షులు,జడ్పిటిసిలు, యంపిపిలు,సర్పంచ్లు,యంపిటిసిలు,యూత్ కాంగ్రెస్, %చీూఖ×% నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నాగపురి



## చేరికతో జనగామలో మరింత బలోపేతంగా కాంగ్రెస్ పార్టీ


ప్రజా గొంతుక ప్రతినిధి/ జనగామ

ఇటీవలే టిఆర్ఎస్ పార్టీకి రాజీనామ చేసిన జనగామ నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్ కుమార్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ఈరోజు అధికారికంగా ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యములో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భముగా రాబోయే భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకు కృషి చేస్తామని, నియోజకవర్గంలోని నాయకులు అందరినీ కలుపుకొని చామల కిరణ్ కుమార్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామన్నారు. జాయినింగ్ కార్యక్రమంలోమాజీఎమ్మెల్యే,ఎమ్మెల్సీ రాజలింగం గౌడ్, నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి, మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రావత్ అనిల్, మాజీ ఎమ్మెల్సీ రాజేశం,కెకె మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## లింగాపురంలో పూరిల్లు దగ్ధం- నిరాశ్రయులైన నిరుపేద కుటుంబం.ఫైర్ స్టేషన్ కోసం మండల వాసుల నిరీక్షణ.





ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి

చర్ల మండలం లింగాపురం గ్రామంలోని మేడబత్తిని నరసింహారావుకు చెందిన పూరిల్లు సోమవారం రాత్రి సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయ్యి అకస్మాత్తుగా మంటలు ఎగసిపడటంతో ఇంట్లో ఉన్నవాళ్లు ఒకసారిగా బయటకు పరుగులు తీసి కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. కానీ ఇంట్లో ఉన్న గ్యాస్ బండ ఒక్కసారిగా పేలడంతో సహాయం అందించడానికి వచ్చిన వారు సైతం నిస్తేస్తులై చూస్తూ ఉండిపోయారు .చర్ల మండలంలో ఎన్నో ఏళ్ల నుంచి వేసవి వచ్చిందంటే చాలు అగ్ని ప్రమాదాలు పలు మార్లు జరుగుతూనే ఉన్నాయి. ఎవరో ఒక పేదవాడు నివాసమో, వాడి జీవనాధారమైన ఇతర సామాగ్రినో అగ్నికి ఆహుతి అవ్వవలసి వస్తూనే ఉంది. ఎన్నో సంవత్సరాల నుంచి ఎన్నో అగ్ని ప్రమాదాలు జరుగుతూ వస్తూనే ఉన్నాయి. కానీ మన మండలానికి మాత్రం ఫైర్ స్టేషన్ అనేది రాదు.

దీని కారణం? తెలియదు... ఏ ఎమ్మెల్యే గెలిచిన చెర్లకు చేసింది ఏమీ లేదు.

ఎన్నికలు వచ్చాయంటే చాలు. మీ మండలానికి ఇది చేస్తాం అది చేస్తాం అని మాటలు చెప్పే రాజకీయ నాయకులు వాగ్దానాలు చేసి గెలిచిన తర్వాత పట్టింపే ఉండదు. మన మండలంలో ప్రధాన సమస్య ప్రతి సంవత్సరం జరిగే అగ్ని ప్రమాదాలు, ఈ ప్రమాదంలో పేదవాడు సర్వం కోల్పోతున్నారు. దీని నివారణకై ఫైర్ స్టేషన్ రావాలి అని మండల వాసులు ఎన్నో సంవత్సరాల నుంచి నిరీక్షిస్తున్నారు. పేదవాడు వాడు బ్రతికి ఉండాలి అంటే ఫైర్ స్టేషన్, పై చదువుల నిమిత్తం డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయాలి. ఈ సమస్యల సాధనకి ప్రతి పార్టీ రాజకీయ నాయకులు మండల అభివృద్ధికి సహకరించాలని మండల ప్రజల ఆకాంక్ష.

## జిట్ట బాలకృష్ణ రెడ్డి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న జడ్పీ చైర్మన్. సందీప్ రెడ్డి



యాదాద్రి భువనగిరి ఏప్రిల్ 16 ప్రజా గొంతుక ప్రతినిధి

హైదరాబాద్ లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సీనియర్ బీఆరెస్ నాయకులు జిట్టా బాలకృష్ణ రెడ్డి ని కలిసిన జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ శ్రీ ఎలిమినేటి సందీప్ రెడ్డి మరియు బి ఆర్ ఎస్.భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి సభ్యులు క్యామ మల్లేష్

# స్వర్ణగిరి,ఎల్లమ్మ టెంపుల్ బైపాస్ వద్ద పోలీస్ పికెట్ ఏర్పాటు చేయాలి

దోపిడికి గురవుతున్న గ్రామాలలో పోలీసులను పెట్టాలని కి వినతి పత్రం బీసీ విద్యార్థి సంఘం

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 16 ప్రజా గొంతుక ప్రతినిధి

భువనగిరి %ఇజూ% రాజేష్ చంద్ర సార్ని ఆఫీసులో కలిసి పలు విషయాలపై వినతిపత్రం ఇచ్చిన బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ వారు మాట్లాడుతూ స్వర్ణగిరి బోనగిరి ఎల్లమ్మ టెంపుల్ బైపాస్ వద్ద ప్రజలు రోడ్డు కాస్ చేసేటప్పుడు ప్రమాదానికి గురవుతున్నందున పోలీస్ పికెట్ ట్రాఫిక్ పోలీస్లను వీకెండ్ లో 20 నుండి 30 వేల భక్తులు రాకపోకలు ఉన్నందున పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ప్రమాదం కలగకుండా చూడాలని ఎలక్షన్లో ఎక్కువలోనికి గురవుతున్న గ్రామాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలని జిల్లాలో అవసరమైన చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని రాత్రి వేళల్లో గ్రామాలలో దోపిడీకి గురవుతున్నందున పోలీసులను పెట్టాలని పలు విషయాలపై మాట్లాడిన తనంతరం డీసీపీ సార్ స్పందిస్తూ తప్పకుండా బైపాస్ వద్ద ట్రాఫిక్ పోలీసులను పెడతామని ఎలక్షన్ లోనికి గ్రామాల్లో కేంద్ర బలగాలతో కవాత్ ఏర్పాటు చేశామని దోపిడి దొంగలను పట్టుకుని ప్రజలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూస్తాం అన్నారు %ఇజూ% కి ధన్యవాదాలు తెలిపిన బీసీ విద్యార్థి సంఘం ఈ సమావేశంలో యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన సురేష్ యాదవ్ , బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కోటేశ్వరి, బిజెపి నాయకులు సురేష్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు గుండెబోయిన శంకర్,తదితరులు పాల్గొన్నారు.



## రక్త దానం మహాప్రదానం..






ఎన్.కోటి రెడ్డి సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ వికారాబాద్ జిల్లా

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల సోషల్ మీడియా కన్వీనర్ భీంభాస్కర్, యూత్ కాంగ్రెస్ నాయకులు కుల్కచర్ల ఎస్పై అన్వేష్ రెడ్డి ఆధ్వర్యంలో

రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జిల్లా యూత్, పి సతీష్ రెడ్డి,పరిగి యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మిర్జా భాయ్,కుల్కచర్ల మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్,జెఎసి నాయకులు గంగ్య నాయక్,పోతగళ్ల బాలకృష్ణ, కుల్కచర్ల మండల యూత్ కాంగ్రెస్ నాయకులు కొడుదుటి భాను ప్రకాష్,తదితరులు పాల్గొనడం జరిగింది.

## భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించండి

- ఇంటింటి ప్రచారంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు పిలుపు



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి నియోజవర్గం నుండి సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు రాపర్తి రాజు కోరారు.జనగామ పట్టణంలోని అంబేద్కర్ నగర్, గురుద్వార్ కాలనీలలో సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి కేంద్ర బిందువైన భువనగిరి నియోజకవర్గం నుండి పార్లమెంటులో ఎర్రజెండా ప్రాతినిధ్యం ఉండేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.దేశంలో బీజేపీ అనుసరిస్తున్న కార్పొరేట్ మతోన్మాద విధానాలపై నికరంగా ఉద్యమిస్తున్న పార్టీ సిపిఎం అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలని భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని బిజెపి మతోన్మాదాన్ని ఎన్నికల్లో ఓడించాలని కోరారు.ప్రజల కోసం అనునిత్యం పోరాడుతున్న ప్రజల పార్టీ సిపిఎం అని,సిపిఎం అభ్యర్థిని గెలిపించితే పార్లమెంటులో ప్రజా సమస్యలపై పాలకులను నిలదీస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య చందు నాయక్,పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం,బాల్న వెంకట మల్లు,కే.రాజు,జయ,ఎర్ర రజిత,ఆనంద్,మహేశ్వరి,సమ్మక్క, గంగాకోర్,మీనా కోర్,గీతా కోర్,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మతి తప్పిన మంథని మాజీ ఎమ్మెల్యే మధుకర్...

# చర్లపల్లి జైలుకు పోవడం తథ్యం...!!

ప్రెస్ మీట్ లో మంథని
కాంగ్రెస్ పార్టీ నేతల ధ్వజం...!!

ప్రజా గొంతుక న్యూస్/మంథని/ఏప్రిల్ 16



మంథని మాజీ ఎమ్మెల్యేకు మతిభ్రమించి మాట్లాడుతున్నట్టుగా అర్థం అవుతోంది.

2014 టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2015లో కొత్త ఇసుక పాలసీని అమలు చేయడం జరిగిందని,ఎన్ని టైర్లలో ఎంత లోడ్ పోవాలో టీఎస్ఎండిసీ ఆధ్వర్యంలో నిబంధన తయారు చేయడం జరిగింది అని అన్నారు.

ఇసుక మాఫియా నడిపిన చరిత్ర మీది.

ఇసుక లారీల ఇష్టరాజ్యాంగ నడిపించి ప్రజలకు హాని కలుగజేసి ఎన్నో ఆక్సిడెంట్లకు గురైన అనేక మంది నిరుపేదలు ఉన్నారు.

2017లో నిజాయితీపరుడైన కాటారం సి.ఐ.శంకర్ రెడ్డి గారుఅనే ఒకే రోజు పదుల సంఖ్యలో లారీలను ఆపితే అన్ని దొంగ లారీలు దొంగ రసీదులు అని తెలిపిన తర్వాత కేసులు నమోదు చేస్తే అట్టి నిజాయితీ పరుడైన సిఐ శంకర్ రెడ్డి ని ట్రాన్స్ఫర్ చేపించిన ఘనత నీది ఆనాటి ఇసుక మాఫియాకు ఆద్యుడు ఆరాధ్యుడు నువ్వే.

మంథనిలో పదేళ్లు మాఫియా నడిపించింది నువ్వే

దయ్యాలు వేదాలు వల్లించినట్టు గురివింద గింజ సామెతను గుర్తు చేసినట్టు ఉంది .

మా ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలు అవుతుంది మా ప్రభుత్వం వచ్చేసరికి అన్ని క్వారీలు బంద్ అయి రెండు క్వారీలు మాత్రమే నడుస్తున్నవి అవి కూడా ఓవర్ లోడ్ లేకుండా టిఎస్ఎండిసి పరిధిలో మాత్రమే నడుస్తున్నాయని మీరు నిజ నిర్ధారణ చేసి మాట్లాడాలని హితవు పలికారు.

ఒక సంవత్సరం కింద రోడ్డు వేశారు. ఆ రోడ్డు కూడా నాణ్యత లేకుండా కమిషన్లకు కక్కుర్తి పడి శ్రీ లక్ష్మి కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్ మల్క రాజేశం పటేల్ దగ్గర కోట్లాది డబ్బులు దండుకున్న కారణంగా అతడు నాణ్యత లేని రోడ్లు వేస్తే ఇప్పుడు డ్యామేజ్ అయినవని మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు.

టి ఎస్ ఎం డి సి రూపొందించిన నిబంధన ప్రకారం 20 టైర్లు గల వెహికల్ యొక్క కెపాసిటీ 32 టన్నులు మాత్రమే అనుమతి ఉంటుంది కానీ బీఆర్ఎస్ నాయకుడు పుట్ట మధు మాట్లాడుతూ 80 టన్నులు 100 టన్నులు అంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు.

ప్రజల ఎన్నికల్లో బుద్ధి చెప్పినా కూడా అధికార దాహం తగ్గడం లేదని అర్థమవుతుంది, 2018 లో ఎమ్మెల్యే గా ఓడిపోయిన ఇంకా అతని యొక్క మహేంద్ర తార్ 1111 వాహనానికి ఎమ్మెల్యే స్టిక్కర్ పెట్టుకొని ,హత్య కేసులో నిందితుడిగా ఉండి రెండున్నర ఏండ్లు చర్లపల్లి జైల్లో అండర్ ట్రయల్ ఖైదీ గా ఉన్న తన మేనల్లుడు బిట్టు శ్రీనివాస్ అలియాస్ తులసిగారి శ్రీనివాస్ ఆ వాహనాన్ని వాడుతూ ఎన్నికల కోడ్ సమయంలో కూడా ప్రజల్లో భయాన్ని కలిగిస్తూ గ్లాస్ కు బ్లాక్ ఫిలిమ్ లతో బయట తిరుగుతున్నాడు.

అదే గత నాలుగు సంవత్సరాల లో ప్రతి జరిగిన ప్రమాదం వెనుక ప్రతి ఇసుక సెటిల్మెంట్ వద్ద అప్పటి సిఐ జి.సతీష్ ను పెట్టుకొని ఎన్ని అరాచకాలు చేసినవో మొత్తం లెక్కలతో సహా త్వరలో మీ ముందు ఉంచుతాం. ఎలాంటి అనుమానం అవసరం లేదూ...మా దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయి ఆధారాలతో మీ ముందుకు చట్ట పరిధిలో వస్తాం.చట్ట పరిధిలో పని చేస్తాం.మంథని ప్రాంతానికి అప్పటి పోలీస్ సిఐ జి.సతీష్ నువ్వు ఏజెంట్ గా వ్యవహరించి ఎన్నో కోట్లు కూడబెట్టుకొని విలాసవంతమైన భవనాలు కట్టుకున్నారు.

మీ బుద్ధి తెలుసుకున్నారు కాబట్టి జిల్లా అధికారులు ఎవరు కూడా మీకు ప్రస్తుతం సహకరించడం లేదు.నీకు దమ్ము, ధైర్యం ఉంటే నిబంధనలకు విరుద్ధంగా ఉంటే కంప్లైంట్ చేయాలి తప్ప మరి ఈ విధంగా బిజినెస్ చేసుకోవాలని చూడొద్దని అన్నారు.

మీ లెక్కలన్నీ తేల్చి పెట్టాము నువ్వు ఉండాల్సింది మంథని లో కాదు... ప్రజల మధ్యలో కాదు...నేరస్తులు ఉండాల్సింది చర్లపల్లి జైల్లో.నీకు చిప్ప కూడా తినిపిస్తారు. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చెప్పినట్టు మీ నాయకుడు కేసీఆర్ కు చంచలగూడ జైల్లో డబుల్ బెడ్ రూమ్ కట్టించినట్టు నీకు నీ కుటుంబానికి కూడా డబల్ బెడ్ రూమ్ కట్టించడం జరుగుతుందని అన్నారు.

కాబట్టి రేపు మంథని ప్రజల భవిష్యత్తును తేల్చేవాడివి కాదు, చిప్ప కూడుకు రెడీగా ఉండు.. నువ్వు ఎక్కడెక్కడ ఏమి చేసావో ...హత్య కేసులో నీ పాత్ర ఎంత ఉందో అనేది మేము చట్ట పరిధిలో అన్ని రకాల మార్గాల ద్వారా అధికారుల దృష్టికి తీసుకోవడం జరుగుతుందని ,చట్టానికి ఎవరూ కూడా అతీతులు కాదు అని అన్నారు.

మాటిమాటికి నా గన్మెన్లను తీసేస్తారు, నన్ను హతమారుస్తారు అనడం హాస్యాస్పదం అని అన్నారు. నువ్వు చేసిన తప్పిదమే రక్తపాతాన్ని సృష్టించి నీ మీదవీ ద్వారా ఇద్దరి దారుణంగా హత మార్చిన చరిత్ర మీది,

నువ్వు చేసిన చారిత్రక తప్పు మా నాయకులు కానీ కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ చేయవు, మేము చేసే రాజకీయంలో హత్యలు ఉండవని, కేవలం ఆత్మ హత్యలు మాత్రమే ఉంటాయని అన్నారు.

## పుట్ట మధు వ్యాఖ్యలను ఖండిస్తున్న




మంథని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/మంథని/ఏప్రిల్ 16

మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలీ ప్రసాద్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకుల ప్రవీణ్, ఎంపీపీ కొండ శంకర్, పాక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ దొంగే దొంగ అన్నట్లుంది పుట్టమదు తీరు అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలు గడిచిన కాలంలో ఇసుక క్వారిలకు అనుమతులు ఇవ్వలేదు ఇన్ని సంవత్సరాలు రోడ్ల గురించి మాట్లాడనీ నీవు ఇప్పుడు వచ్చి రోడ్లు హెవి లోడ్ తో డ్యామేజ్ అవుతున్నాయని మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు గత ప్రభుత్వంలో నాణ్యత లేని రోడ్లు వేసి డబ్బులు దండుకున్నది నీ దగ్గర బంధువులే కాంట్రాక్టర్లు అని 10 సంవత్సరాలుగా మీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అక్రమంగా వసుళ్ళకు పాల్పడ్డావు. ఇప్పుడు ఆ కమిషన్లు రావడంలేదని రోడ్డు మీదకు వచ్చి నీ అక్కసు వెళ్లగక్కుతున్నావ్.బీఆర్ఎస్ ప్రభుత్వమే ఇసుక క్వారీలకు అనుమతులు ఇచ్చింది. నీ కనుసన్నులనే ఇక్కడున్న ఇసుక క్వారీలు ఓవర్ లోడ్ తో మరియు వే బిల్లులు లేకుండా అక్రమంగా ఇసుక దందాలు చేసి సొమ్ము చేసుకున్నది నువ్వు కదా అని అన్నారు శ్రీధర్ బాబు పైన శ్రీను బాబు పైన అసత్యపు ఆరోపణ చేస్తే ఉరుకునేది లేదని ఖబర్దార్ పుట్ట మధు అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలు శివ, ఎంపీపీ కొండ శంకర్, ఎంపీటీసీ చైతన్య ప్రభాకర్ రెడ్డి, ప్రచార కమిటీ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నపుట్ట మధు




ఒక్కో లారీలో 100 టన్నులకు పైగా ఇసుక
రవాణా అంటున్న పుట్ట మధుకు
సూటిగా సవాల్ విసురుతున్న వైనాల రాజు
మంథని పెట్రోల్ పంపు వద్దనైనా సరే
కమాన్పూర్ ఎక్స్ రోడ్ వద్ద నైనా సరే వచ్చి మాట్లాడే దమ్ముందా

ప్రజా గొంతుక న్యూస్/మంథని/ఏప్రిల్ 16

మంథని నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టిన పుట్ట మధు నీ బుద్ధి మారలేదా దందాల గురించి దుకాణాల గురించి నువ్వా మాట్లాడేది ప్రతిసారి నీ హత్యాయత్నం అనే మాట్లాడుతున్నావు కదా నీలాగా రౌడీయిజాలు మారన హెూమాలు రాక్షసత్వాలు గుండాయిజాలు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం కాదు సంక్షేమం అభివృద్ధి మాత్రమే దుద్దిల్ల సోదరుల లక్ష్యం ప్రజా ప్రభుత్వం ప్రజా అవసరాల దృశ్య స్థానిక అవసరాలకు ఇసుకను ఫ్రీగా సప్లై చేసే కార్యక్రమాన్ని ప్రారంభించింది అవగాహన లేని నీలాంటి నాయకులు అర్థరహితంగా మాట్లాడుతున్నారు ప్రేమ పేరుతో జరిగిన హత్యల సంగతి అడ్వకేట్ దంపతుల హత్యల సంగతి పోలీసు లాకప్ డెత్ సంగతి కుల వివక్షతో జరిగిన మారణ హెూమం అన్నింటినీ బయటికి తీస్తాం నీ లారీలే కాదు నీ లాగు తో సహా ఊడదీస్తాం చట్టం ఊరికే చూస్తూ ఉండదు తన పని తాను చేసుకుంటూ పోతది నువ్వు ఎగిరినంత మాత్రాన శుద్ధపూసవు కావు కమాన్పూర్ ఎక్స్ రోడ్డులో ఏ ఒక్క లారీలో 100 టన్నులకు పైగా ఇసుక నువ్వు చూయించిన కమాన్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవికిరాజీనామా చేస్తా సవాల్ నువ్వు నిరూపించకపోతే బేశరథగా కాంగ్రెస్ పార్టీకి దుద్దిల్ల సోదరులకు నువ్వు క్షమాపణ చెప్పాలనీ కమాన్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు హెచ్చరించారు

# మతిభ్రమించిన పుట్ట మధుకర్

అతుత్సాహంతో మాట్లాడి ఉన్న విలువ పోగొట్టుకోకు
హితవు పలికిన రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/మంథని/ఏప్రిల్ 16

మంథని నియోజకవర్గం రామగిరి మండలం పుట్ట మధు

అధికారం కోల్పోగానే ఇష్ట రీతిగా మాట్లాడి ఉన్న విలువలను తనకు తానే మంట కలుపుకుంటున్నాడని కాంగ్రెస్ నాయకులు ఎద్దేవాచేశారు గడిచిన బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జడ్పీ చైర్మన్ గా ఉన్న పుట్ట మధు ఉన్న సమయంలోనే అధిక లోడుతో నడిచిన ఇసుక లారీలతో ధ్వంసమైన రహదారులను అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు కాకముందుకే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కాలంలో జరిగినట్లు చూపించి మాట్లాడడం చూస్తుంటే ఈ పుట్ట మధుకు నిజంగానే మతిభ్రమించిందేమో అని అనిపిస్తుంది రామగిరి మండలంలోని లద్నాపూర్ గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, మంథని నియోజకవర్గ యూత్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్, అధ్యక్షతన రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు అధికారంలో ఉన్నన్ని రోజులు ఏనాడు ఇసుక లారీల వల్ల జరిగిన కష్టాలపై, పోయిన ప్రాణాలపై, జరిగిన ప్రమాదాలపై, పెదవి విప్పని పుట్ట మధు కాంగ్రెస్ ప్రజా పాలనను ఓర్వ లేక పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కనీస డిపాజిట్ ఓట్ల కొరకు ప్రజా నాయకుడు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పై అసత్యపు వాక్యాలు చెయ్యడం మానుకోవాలి. రెండు సంవత్సరాల క్రితం



బిఆర్ఎస్ ప్రభుత్వం లోనే ఎప్పుడో రహదారి ధ్వంసం అయింది వాళ్ల పార్టీ నాయకులను కార్యకర్తలను అడిగి తెలుసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆరెల్లి కొమురయ్య గౌడ్, రామగిరి మండల ప్రచార కమిటీ చైర్మన్ ముస్త్యాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ స్వామి గౌడ్, సెంటనరీ కాలనీ టౌన్ ప్రెసిడెంట్ కాట%శీ% సత్యం,గ్రామ శాఖ అధ్యక్షుడు తొగరి చంద్రయ్య కల్వచర్ల యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## "డీజే? ఓనర్లకు, ఆపరేటర్లకు కౌన్సిలింగ్..!



### -తప్పు చేస్తే, శిక్ష తప్పదు..
### -నీల్వాయి ఎస్.ఐ శ్యాం పటేల్..

వేమనపల్లి ఏఫ్రీల్.16 (ప్రజా గొంతుక):-

వేమనపల్లి మండల పరిధిలోనీ డీజే ఓనర్లకు అలాగే, ఆపరేటర్లతో.. నీల్వాయి ఎస్.ఐ శ్యాం పటేల్ మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఏదైనా కార్యక్రమాలు కానీ ఫంక్షన్లు కానీ, డీజేలు పెట్టాలనుకుంటే.. ముందస్తుగా అనుమతి తీసుకోవాలని, అలాగే తీసుకోవాల్సిన పలు నిబంధనలపై ఎస్.ఐ చర్చించారు. ఇక ముందు మండల పరిధిలో ఎవరైనా డీజే అనుమతి తీసుకొన్న, శబ్దం విపరీతంగా పెట్టకుండా తగిన మోతాదులో శబ్దం పెట్టుకొని కార్యక్రమాన్ని ప్రశాంతంగా ముగించుకోవాలి. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే శిక్షారులవుతారు, డీజే లను సీజ్ చేయబడతయని ఎస్.ఐ తెలిపారు.

## హిందూ ధర్మాన్ని ప్రజలకు చూయిద్దాం

జిల్లా ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు
తెలిపిన చిక్కిరి శ్రీకాంత్

ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//ఏప్రిల్ 16




రంగారెడ్డి జిల్లా తెలంగాణ అసైన్డ్ భూమి సమితి వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ.... ఏప్రిల్ 17 బుధవారం రోజున జరగబోయే శ్రీ సీతారాముల కళ్యాణ మహెూత్సవం వేడుకను హిందూ సోదరులు అంగరంగ వైభవంగా నిర్వహించాలని అలాగే సీతారాముల కళ్యాణ మహెూత్సవ వేడుకలో పాల్గొని ఆ యొక్క సీతారాముల ఆశీర్వాదం తీసుకొని పల్లకి ఊరేగింపులో ప్రతి హిందు భక్తులందరూ కూడా పాల్గొనవలసిందిగా కోరుకుంటూ హిందూ భక్తులే కాకుండా కుల మతాలకు అతీతంగా రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఈ యొక్క సీతారాముల కళ్యాణం వేడుకలు పాల్గొని ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ప్రతి ఒక్కరికి ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మీ శ్రీకాంత్ తెలంగాణ అసైన్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్

## బేటీ బచావో బేటి పడావో కార్యక్రమంపై అవగాహన...

ప్రజా గొంతుక పెద్దపల్లి :




మహిళలు, పిల్లల సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన చట్టాలపై మహిళా సంఘాల సభ్యులు, వివో లు అవగాహన కలిగి ఉండాలని మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న అన్నారు.మంగళవారం కల్వచర్ల గ్రామంలోని మహిళా సంఘాల వి.వొ సమావేశంలో మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న పాల్గొని బేటి బచావో, బేటి పడావో కార్యక్రమంలో భాగంగా ప్రస్తుతం సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను,మహిళ హక్కులను వివరిస్తూ, అలాగే మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.వొ.-ఎ.కనకలక్ష్మి, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నరసాపురం అంగన్వాడి కేంద్రంలో ఘనంగా అన్యువల్ డే



యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 16 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నర్సాపురం అంగన్వాడి కేంద్రంలో ఘనంగా అన్యువల్ డే సెలబ్రేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూపర్వైజర్ జి వాణిశ్రీ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు, తల్లులు, బాలింతలు అంగన్వాడి కేంద్రాలను ఊహించుకోవాలని అన్నారు. అంగన్వాడి టీచర్ సక్కుబాయి పిల్లలకు ఇంగ్లీషు ,తెలుగు అక్షరమాల, అంకెల పరిచయాలు, పాటలు పిల్లలతో చేయించి తల్లులకు చూపించడం జరిగినది. పిల్లలకు మూడు నెలకు ఒకసారి అసైన్మెంట్ కార్డులలో పిల్లలు చేసిన యాక్టివిటీస్ మీద స్టార్స్ గుర్తించి వారికి ప్రోగ్రెస్ కార్డు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా నరసమ్మ, పిల్లల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన భీమ లక్ష్మణ్ ముదిరాజ్

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

గత ప్రభుత్వాలు ముదిరాజుల గురించి కనీస ఆలోచన చేయలేదని తెలంగాణ ముదిరాజ్ జేఏసీ జనరల్ సెక్రెటరీ భీమ లక్ష్మణ్ ముదిరాజ్ అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజులకు తప్పకుండా న్యాయం చేస్తామని భారీ బహిరంగ సభలో ప్రకటించినందుకు తెలంగాణ ముదిరాజ్ జేఏసీ తరపున సిఎం రేవంత్ రెడ్డి కి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాం అన్నారు.తెలంగాణ ముదిరాజులంతా సిఎం రేవంత్ రెడ్డి వెంటే ఉంటామన్నారు.

## రఘునందన్ రావు గెలుపే లక్ష్యం ....నరేందర్ చారి



మనోహరాబాద్ 16 ఏప్రిల్(ప్రజా గొంతుక)

భారతీయ జనతా పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు గెలుపే లక్ష్యంగా అందరు శ్రమించాలని మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు కమ్మరి నరేందర్ చారి అన్నారు.మంగళవారం వారి ఆధ్వర్యంలో బూత్ అధ్యక్షులు సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బూత్ అధ్యక్షులు తమతమ బూత్ లలో కార్యకర్తలతో కలసి భారతీయ జనతా పార్టీ చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ రఘునందన్ రావు గెలుపు కోసం పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మనోహరాబాద్ మండల ఇన్చార్జ్ పల్లె రమేష్ యాదవ్,మెదక్ జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి అజయ్ కుమార్,మాజీ సర్పంచ్ ఐలయ్య యాదవ్,ప్రధాన కార్యదర్శి సింగం శ్రీకాంత్,ఉపాధ్యక్షులు కొల్తూరి నరేష్ గౌడ్,నాయకులు కుంట మహేష్,కుమ్మరి కృష్ణ,ఓబీసీ మండల అధ్యక్షుడు హరిబాబు గౌడ్,కార్యదర్శి చాకలి మల్లేష్,దుర్గేష్,విజయ్,శ్రీశైలం యాదవ్,కొత్తూరు మల్లేష్,బూత్ అధ్యక్షులు,మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద సభకు బయలు దేరిన బిఆర్ ఎస్ పార్టీ శ్రేణులు



ప్రజా గొంతుక న్యూస్:

జహీరాబాద్ పార్లమెంట్ ప్రజా ఆశీర్వాద సభ సందర్భంగా నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గారి మరియు నారాయణఖేడ్ నియోజకవర్గ కోఆర్డినేటర్ (ఇంఛార్జి) శ్రీ మటం బిక్షపతి గారి ఆదేశాల మేరకు తడ్కల్ మండల మురుకుంజాల్ గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సాయ గౌడ్ మండల బిఆర్ఎస్ యువ నాయకులు జ్ఞానేశ్వర్ కురుమ బాల్ రెడ్డి రమేష్ పటేల్ తుపాకుల తుకారాం కుమ్మరి లక్ష్మణ్ మారుతి లాల్ కుమార్ అశోక్ ఇంకా పార్టీ పెద్దలు గ్రామ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బేటీ బచావో బేటి పడావో కార్యక్రమంపై అవగాహన...




ప్రజా గొంతుక పెద్దపల్లి :

మహిళలు, పిల్లల సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన చట్టాలపై మహిళా సంఘాల సభ్యులు, వివో లు అవగాహన కలిగి ఉండాలని మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న అన్నారు.మంగళవారం కల్వచర్ల గ్రామంలోని మహిళా సంఘాల వి.వొ సమావేశంలో మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న పాల్గొని బేటి బచావో, బేటి పడావో కార్యక్రమంలో భాగంగా ప్రస్తుతం సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను,మహిళ హక్కులను వివరిస్తూ, అలాగే మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.వొ.-ఎ.కనకలక్ష్మి, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అగ్రవర్ణాలకు వ్యతిరేకంగా పోరటం చేసి బీసీలు రాజ్యాధికారాన్ని చేపట్టాలి

బిసి ప్రజా చైతన్య యాత్ర ఘనంగా ముగింపు సభలో కన్వీనర్ మనోహర్ .

ప్రజా గొంతుక న్యూస్.

మంచిర్యాల జిల్లా. మంగళవారం. మందమర్రి మార్కెట్ ముగింపు సభలో బీసీ వేదిక జిల్లా అధ్యక్షుడు వడ్డేపల్లి మనోహర్

ఈనెల 7 తారీకు మంచిర్యాల కేంద్రంగా ప్రారంభమైన బీసీ ప్రజా చైతన్య యాత్ర జైపూర్ మండల్ ,కోటపల్లి మండలం,భీమారం మండలం, చెన్నూరు మండలం, వేమన పల్లి మండల్ లో ఉన్న 100 పైగా గ్రామాలను అన్నిటినీ పర్యటించి బీసీ ప్రజలను చైతన్య వంతులను చేయడం జరిగింది. ప్రతి గ్రామంలో బి సి నాయకులు ఘనస్వాగతం పలికిన జైపూర్ వేముల మల్లేష్,దేవన్న, రాజు,వేలాల లో ఇప్పలపెల్లి బాపు ,నాగరాజు ,శివ్వారం లో ఐడపు గణేష్ చెన్నూరు లో గుండేటి మధుకర్, భీమారం గుడిమల్లం వెంకన్న, అవడం లో ఆర్కల ఓదెలు, గోరంట్ల రాజన్న, ఇలా అన్ని గ్రామాలలో అన్ని సదు పాయలు సమకూర్చి సంఘీభావం తెలిపి మద్దతు పలికినారు. ముఖ్యంగా ఈ దేశంలో గాని ఈ రాష్ట్రంలో గాని బీసీ ప్రజలు సగానికి పైగా ఉన్న స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా కూడా బిసి ప్రజల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్టుంది బ్రిటిష్ కాలంలో జరిగిన బీసీ జన గణన ఇప్పటివరకు జరగలేదు. అనేకమార్లు మేధావులు ప్రజలు కొట్లాటలు చేసినా కూడా ఈ అగ్రవర్ణాల పార్టీలో చేతిలో ఉన్న పార్టీలు బీసీ జన గణన చేయడానికి ముందుకు రావడానికి ఎందుకంటే ఈ దేశంలో సగానికి పైగా ఉన్న బీసీ ప్రజలు తమ హక్కులను తెలుసుకుంటే ఈ సమాజం పైన ఉన్న అగ్రవర్ణాల అధిపత్యం పోతుందని భయంతోనే బీసీ జన గణన చేయడానికి ఏ పార్టీ ముందుకు రావడం లేదని అన్నారు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు తెలంగాణలో హామీ ఇచ్చిన మేలు బీసీ గణన చేయడానికి ముందుకు రావడం సంతోషకరమైన విషయం అని బీసీ ఐక్యవేదిక నాయకులు పేర్కొన్నారు. గత ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థ రిజర్వేషన్లు 42% ఇచ్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలని డిమాండ్ చేయడం జరిగింది రాజ్యాంగం ప్రకారం దళితులకు 12 శాతం ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ ఉంది మొన్న మోడీ ఈబీసీ పేరిట అగ్రవర్ణాలకు 10 శాతం కేటాయించడం జరిగిందని దీనివల్ల బీసీలుకాస్త ఉన్న రిజర్వేషన్ పోవడం జరిగినయని పేర్కొనడం జరిగింది కావున చదువుకున్న బిసి పిల్లల బతుకులు ఆగమవుతాయని , కావున బీసీ లోనే అన్ని కులాలు ఉద్యోగ ,ఉపాధి రాజకీయ రంగాలలో తమ వాటాను సాధించుకోవడానికి అవసరమైతే సొంత పార్టీని






నిర్మాణం చేసుకోవాల్సిన అవసరం ఉంటుందని అగ్రవర్ణాల చేతిలో ఉన్న పార్టీలను ఓడించాల్సిన అవసరం ఉందని

అన్నారు. ఈ కార్యక్రమంలో 9వ రోజు ముగింపు సభ మందమర్రి మార్కెట్ లో బి సీ నాయకులు రంగు రాజేశం ,కనుకుంట్లా మల్లయ్య, పోలు శ్రీనివాస్, ప్రజాస్వామిక వాది పృథ్వి రాజ్ యాదవ్, ఎం డి ఇబ్రహీం, డా.నీలకంటేశ్వర్, సంజీవ్, చిలుముల ఆంజనేయులు,వాసాల శంకర్, మిట్ట లచ్చన్న, పార్వతి రాజీ రెడ్డి, చీలకని సుదర్శన్, ప్రధాన కార్యదర్శి నీరటి రాజన్న , ఉపాధ్యక్షులు దండే భూమన్న, చందం వెంకటేష్, కార్యదర్శి రాజు, బి సి నాయకులు తదితరులు పాల్గొన్నరు.

# పరిగి పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ఎస్పీ కోటిరెడ్డి ఆదేశానుసారం రక్తదాన శిబిరం ఏర్పాటు

పరిగి డిఎస్పి కరుణాసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం కార్యక్రమం

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ, పరిగి పట్టణ కేంద్రంలో, ఏ బి ఎస్ ఫంక్షన్ హాల్ నందు మంగళవారం నాడు వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ఆదేశానుసారం పరిగి డిఎస్పి కరుణాసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో, రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో పరిగి సిఐ శ్రీనివాస్ కొడంగల్ సిఐ శ్రీధర్ రెడ్డి పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ చన్గోముల్ ఎస్సై మధుసూదన్ రెడ్డి కోల్కచర్ల ఎస్ఐ అన్వేష్ రెడ్డి దోమ ఎస్ఐ ఆనంద్ కుమార్ కొడంగల్ ఎస్సై భరత్ రెడ్డి ఎస్సై రాహుల్ ఎండి దౌల్తాబాద్ ఎస్సై శ్రీశైలం యాదవ్ ఏసి ఏటి బిసి, ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో రక్తం ఎంతో విలువైనదని సకాలంలో రక్తాన్ని దానం చేస్తే ఎందరో ప్రాణాల్ని కాపాడవచ్చు రోడ్లపై వాహనాలు వెళుతుంటే ఘోరమైన యాక్సిడెంట్లు జరగడం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు రక్తం సమయానికి అందుబాటులో లేనందు వల్ల కూడా ప్రాణాలు నష్టపోతున్నారు కనుక మన వంతు ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తే కొందరి ప్రాణాలు కాపాడిన వాళ్ళం అవుతాం అనే ఉద్దేశంతోనే రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని సహాయం చేయాలని సంకల్పంతో వికారాబాద్ జిల్లా పోలీస్ పర్యవేక్షణ అధికారి కోటిరెడ్డి ఆదేశానుసారం రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది అని అన్నారు, రక్తదాన శిబిరానికి పనిచేసే పోలీసులు ఆయా గ్రామాలలోని వివిధ పార్టీల నాయకులు యువత ముందుకు వచ్చి రక్తాన్ని దానం చేయడం జరిగింది. అలాగే ఇట్టి కార్యక్రమాన్ని ప్రస్తుతం ఎన్నికల నిర్వహించుటకు వచ్చిన ఐటిపిసి జవాన్ కూడా హాజరై వారు కూడా రక్తాన్ని దానం చేశారు ఈ రక్తదాన శిబిరంలో అందరూ కలిసి సుమారు 233యూనిట్ల రక్తాన్ని ఇవ్వడం జరిగింది







అని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో వివిధ మండలాల పోలీసులు రాజకీయ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొని రక్తదానం చేయడం జరిగింది.

# పాఠశాల అభివృద్ధి పనులు మే 15లోగా పూర్తి చేయాలి....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- 25 శాతం నిధులు ముందస్తుగా మంజూరు

ప్రజా గొంతుక పెద్దపల్లి :

పాఠశాల అభివృద్ధి పనుల ప్రతిపాదనలను అమ్మ ఆదర్శ కమిటీలు త్వరితగతిన రూపొందించి పనులను మే 15లోగా పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాల అభివృద్ధి పనులపై మండల సమాఖ్య సంఘాలు, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పెద్దపెల్లి జిల్లాలో ఉన్న 516 ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలను ఏర్పాటు చేశామని, వీటిలో ఇప్పటి వరకు 182 పాఠశాలల్లో అభివృద్ధి పనుల ప్రతిపాదనలు మాత్రమే సిద్ధం చేశారని,చేపట్టాల్సిన పనులు గుర్తించి వెంటనే వాటి ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ అన్నారు. పాఠశాల అభివృద్ధి పనుల గ్రౌండింగ్ పై సైతం ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పాఠశాలల అభివృద్ధి కోసం రూపొందించిన ప్రతిపాదన లో 25 శాతం నిధులు ముందస్తు గా అమ్మ ఆదర్శ పాఠశాలలకు మంజూరు చేయడం జరుగుతుందని, వీటిని వినియోగించుకొని పనులు వెంటనే గ్రౌండ్ చేయాలని, పనులు రికార్డ్ చేసిన వారం రోజులలో బిల్లులు చెల్లించేలా ఏర్పాట్లు చేశామని , నిధులకు ఎటువంటి ఇబ్బంది లేనందున పాఠశాల అభివృద్ధి పనులు అత్యంత ప్రాధాన్యతతో సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు అవసరమైన ఎలక్ట్రికల్ వస్తువులు, ఇతర చిన్న, చిన్న పనులు వెంటనే పూర్తి చేయాలని, వాటికి అవసరమైన నిధులు వెంటనే విడుదల చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి పాఠశాల వద్ద 25 వేల రూపాయల ఎమర్జెన్సీ ఫండ్ ఉంటుందని, వీటిని అమ్మ ఆదర్శ కమిటీ సభ్యుల తీర్మానంచే వినియోగించుకోవచ్చని, ఎటువంటి ప్రతిపాదనలు, రికార్డులు అవసరం లేదని అన్నారు.

25 వేల నుంచి లక్ష రూపాయలు ఖర్చు పనులను స్థానిక ఎంపిడిఓ, లక్షకు పైగా ఖర్చుతో కూడుకున్న పనులను జిల్లా స్థాయిలో పర్యవేక్షిస్తారని కలెక్టర్ తెలిపారు.

ప్రతి మండలంలో ఉన్న మండల సమాఖ్య సంఘం ఆ మండల పరిధిలో ఉన్న పాఠశాలల అభివృద్ధి పనులపై రివ్యూ నిర్వహించాలని, ప్రతి పాఠశాలలో రూపొందించిన అభివృద్ధి పనుల ప్రతిపాదనలను స్క్రూటినీ చేయాలని, పనుల ప్రతిపాదనలను ఫైనల్ చేసిన తర్వాత 25 శాతం నిధులు ముందస్తుగా మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పిస్తున్నామని, పాఠశాలలు పునః ప్రారంభానికి ముందే తప్పనిసరిగా బాలికల టాయిలెట్లు, బాలుర టాయిలెట్లు, త్రాగు నీటి సరఫరా, తరగతి గదిలో ఉన్న మైనర్ రిపేర్లను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.

ప్రతి ప్రభుత్వ పాఠశాలను సంబంధిత అమ్మ ఆదర్శ కమిటీలు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన మౌళిక వసతుల కల్పన పనులను గుర్తించాలని, వాటికి







ప్రతిపాదనలు రూపొందించి మే 15 నాటికి పనులు పూర్తయ్యే విధంగా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

మహిళా సంఘాలు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి పాఠశాల అభివృద్ధి పనులు నాణ్యతతో జరిగేలా చూడాలని, మన పిల్లలు చదువుకునే పాఠశాలలో అత్యంత శ్రద్ధ వహించి మౌళిక వసతుల కల్పన పనులు సకాలంలో పూర్తయ్యే విధంగా చూడాలని కలెక్టర్ కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ పాఠ్యాంశాలు బోధిస్తున్నా మని, పేరెంట్ టీచర్స్ మీటింగ్, విద్యార్థులను క్రీడలలో, చదువులో ప్రోత్సహించడం, సైన్స్ ఫెయిర్ నిర్వహణ, టిఎల్ఎం ద్వారా విద్యా బోధన వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు.

ప్రైవేటు పాఠశాల కంటే నైపుణ్యం అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నారని, ప్రభుత్వం కూడా ప్రైవేట్ కు దీటుగా వసతులు కల్పనకు చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను పంపాలని, ప్రభుత్వ పాఠశాలల్లో కావాల్సిన మార్పులపై ఫీడ్ బ్యాక్ అందించాలని అన్నారు.

ఈ సమావేశంలో జెడ్పీ సి.ఈ.ఓ. నరేందర్,

జిల్లా విద్యాశాఖ అధికారి డీ. మాధవి, డిఆర్డిఓ రవీందర్, ఈ. ఈ. పి.ఆర్., జిల్లా మహిళా సమాఖ్య ప్రెసిడెంట్ సరస్వతి, మండల సమాఖ్య సభ్యులు, మహిళా సంఘ సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ చాప్టర్ క్లోజ్

**ఎమ్మెల్యే డా.సి వంశీకృష్ణ**

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

రాష్ట్రంలో మాజీ సీఎం కేసీఆర్ చాప్టర్ క్లోజ్ అయ్యిందని, ఇప్పటికే ఢిల్లీ లిక్కర్ స్కాం లో కూతురు కవిత తీహార్ జైల్లో ఊచలు లెక్క పెడుతుందని, పార్లమెంట్ ఎన్నికల తరువాత తండ్రి కేసీఆర్ ను కూడా సీఎం రేవంత్ రెడ్డి జైలుకు పంపించడం ఖాయమని ఎమ్మెల్యే డా.సి వంశీకృష్ణ తీవ్ర స్థాయిలో ఫైరయ్యారు. మంగళవారం రాయల గండి చిన్న కేశవ దేవాలయం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అక్కడ జరిగిన ఉమ్మడి అమ్రాబాద్ మండల పార్టీ కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ కండువాలు మెడలో వేసి ఆహ్వానించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు కూడా గడవకముందే ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదంటూ కేసీఆర్ కుటుంబ సభ్యులు ఒకరి తరువాత ఒకరు విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. పెళ్లి అయిన కొత్త జంటకు ఏడాది తరువాత పిల్లలు పుడతారని, అలాంటిది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడు నెలలు కూడా గడవక ముందు నుంచే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదంటూ గగ్గోలు పెట్టడం సిగ్గుచేటన్నారు. మీలాగా దళితున్ని సీఎం చేస్తామని,రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని,అర్హులైన పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టిస్తామని దోకాబాజ్ మాటలు చెప్పలేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఐదింటిని అమలు చేశామని, ఎన్నికల తరువాత ఆగస్టు 15 లోపు అర్హులైన ప్రతి రైతుకు 2 లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేస్తామని, వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకు ఎకరాకు 10 వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లిస్తామని, ఈ విషయమై ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. వారి నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేయిస్తామని, ఈ విషయంలో ఎటువంటి అనుమానం అక్కర్లేదని స్పష్టం చేశారు.

జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున మెజార్టీ తీసుకువచ్చే విధంగా నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో మెజార్టీ ఇచ్చిన గ్రామాలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినందున, జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లురవి ను గెలిపించాలని, తద్వారా సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తానన్నారు. పి.రాములు కు ఎంపీగా అవకాశం కల్పించారని, ఏనాడైనా కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశాడా..? అంటూ మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో





ఎంపీపీ శ్రీనివాసులు,మండల పార్టీ అధ్యక్షులు హరి నారాయణ గౌడ్,రామలింగయ్య గౌడ్, నాసరయ్య, కుందా మల్లికార్జున్,రాజా లింగం, ఇతర ప్రజా ప్రతినిధులు,

ఉమ్మడి మండలంలోని ప్రజాప్రతినిధులు సీనియర్ ముఖ్య నాయకులు, యువకులు,పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరిగి లో రక్తదానం చేసిన కుల్కచర్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు





ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ, పరిగి పట్టణ కేంద్రంలో, ఏ బి ఎస్ ఫంక్షన్ హాల్ నందు మంగళవారం నాడు వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ఆదేశానుసారం పరిగి డిఎస్పి కరుణాసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో, రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో , కుల్కచర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుల్కచర్ల ఎస్ఐ అన్వేష్ రెడ్డి ఆధ్వర్యంలో రక్తదానం చేయడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో రక్తం ఎంతో విలువైనదని సకాలంలో రక్తాన్ని దానం చేస్తే ఎందరో ప్రాణాల్ని కాపాడవచ్చు రోడ్లపై వాహనాలు వెళుతుంటే ఘోరమైన యాక్సిడెంట్లు జరగడం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు రక్తం సమయానికి అందుబాటులో లేనందు వల్ల కూడా ప్రాణాలు నష్టపోతున్నారు కనుక మన వంతు సహాయంగా ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తే కొందరి ప్రాణాలు కాపాడిన వాళ్ళం అవుతాం అనే ఉద్దేశంతోనే రక్తదానం చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సతీష్ రెడ్డి పరిగి యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మీర్జా భాయ్ కుల్కచర్ల మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ జేఏసీ నాయకుడు, గంగ్య నాయక్,

యువ నాయకుడు పి బాలకృష్ణ కుల్కచర్ల మండల యూత్ కాంగ్రెస్ నాయకుడు కే భాను ప్రకాష్ పి భాస్కర్ స్థానిక నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## బిజెపి ఎంపీ అభ్యర్థి సతీమణి విస్తృత ఎన్నికల ప్రచారం

ప్రజా గొంతుక న్యూస్/బోనకల్ ప్రతినిధి మంద అశోక్


ఖమ్మం జిల్లా బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద రావు సతీమణి తాండ్ర వినీలరావ్ మంగళవారం బోనకల్, రావినూతల గ్రామాలలో పర్యటించి ఖమ్మం పార్లమెంట్ బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలలో వీధి వీధికి తిరుగుతూ ప్రజలకు అభివాదం చేస్తూ ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ ప్రచారంలో ఆమె వెంట మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు నాగేశ్వరరావు ఇంటి వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశం బలమైన ఆర్థిక దేశంగా ఎదగాలంటే మోడీ లాంటి నాయకుడు అవసరమని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ బిజెపి అభ్యర్థికి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించవలసిందిగా ఆమె కోరారు. బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావును గెలిపిస్తే బోనకల్ మండల కేంద్రంలో ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న డిగ్రీ కాలేజీలు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని, అదేవిధంగా మండల ప్రయాణికుల సౌకర్యార్థం కోసం శాతవాహన ఎక్స్ప్రెస్ ను ఆపే టందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షులు గెల్లా సత్యనారాయణ మాట్లాడుతూ దేశంలో నాలుగు వందలకు పైగా సీట్లను కైవసం చేసుకుని మూడోసారి మోడీ ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నారని హితవు పలికారు. కనుక బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ను గెలిపించుకోవడం వలన ఖమ్మం జిల్లాను మరింత అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గెల్లా సత్యనారాయణ, బిజెపి మండల అధ్యక్షులు వీరపనేని అప్పారావు, బిజెపి మధిర నియోజకవర్గ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు నాగేశ్వరరావు, బిజెపి నాయకులు బోళ్ల బిక్షపతి, యార్లగడ్డ రాఘవ, మరీదు పరశురాం, తాళ్లూరి సురేష్, బిజెపి మండల కార్యదర్శి గంగుల నాగేశ్వరరావు, కారంగుల మురళి





తదితరులు పాల్గొన్నారు.

## గాంధీభవన్ లో కాంగ్రెస్ పార్టీలో చేరిన కోరుట్ల నియోజక వర్గ బిజెపి,బిఆర్.ఎస్ కీలక నేతలు



**పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన**

**ఎమ్మెల్సీలు మహేష్ కుమార్ గౌడ్, జీవన్ రెడ్డి**

**ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

గాంధీభవన్ లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కోరుట్ల నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ డాక్టర్ జె ఎన్ వెంకట్, ఇబ్రహీంపట్నం మాజీ జెడ్పిటిసి సభ్యురాలు జంగిలి సునీత మెటుపల్లి మాజీ జెడ్పిటిసి సభ్యులు ఆకుల లింగారెడ్డి ఇబ్రహీంపట్నం మాజీ మండల పరిషత్ అధ్యక్షులు నేరెళ్ల దేవేందర్ గత అసెంబ్లీ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యేగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన చెన్నమనేని శ్రీనివాస్ రావు తో పాటు బిజెపి బిఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 400 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా, వీరికి పార్టీ కండువా కప్పి ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్సీ నిజామాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు పార్టీలోకి ఆహ్వానించారు

## ప్రశాంతంగా నామినేషన్ల స్వీకరణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు..

**- ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్**

**- రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద మూడంచెల భద్రత వ్యవస్థ**

ప్రజా గొంతుక పెద్దపల్లి :

లోక్ సభ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

మంగళవారం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ డి.సి.పి. - ఎం. చేతన లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ గేట్ నుంచి రిటర్నింగ్ అధికారి చాంబర్ వరకు కల్పించాల్సిన భద్రతను పరిశీలించారు.

అంతకు ముందు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ చాంబర్ లో లోక్ సభ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, డి.సి.పి. - ఎం. చేతన లతో కలిసి చర్చించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు జరుగుతుందని, భారత ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్ స్వీకరణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసి సన్నద్ధంగా ఉన్నామని, నామినేషన్ వేసే అభ్యర్థులను పూర్తి సౌకర్యాలతో రిసీవ్ చేసుకునేందుకు, నామినేషన్ పత్రాలను జాగ్రత్తగా తీసుకునే విధంగా సన్నద్ధంగా ఉన్నామని అన్నారు.

నామినేషన్ల స్వీకరణ తర్వాత నామినేషన్ల స్క్రూటీని ప్రక్రియ, ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తుల కేటాయింపుకు పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉన్నామని అన్నారు.

ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకొని వస్తే వారి నామినేషన్ దాఖలు ప్రక్రియ త్వరగా ముగుస్తుందని, సజావుగా ప్రశాంత వాతావరణంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ చేపట్టేందుకు సన్నద్ధంగా ఉన్నామని కలెక్టర్ తెలిపారు.

రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ, నామినేషన్ స్వీకరణ ప్రక్రియ జరిగే సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద మూడంచెల భద్రత వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

సమీకృత జిల్లా కలెక్టరేట్ గేటు వద్ద పోలీస్ అధికారులు మొదటి దశలో, ఆర్మ్ ఫోర్స్ తో రెండవ దశలో, రిటర్నింగ్ అధికారి చాంబర్ వద్ద పారా మిలటరీ ఫోర్స్ తో మూడవ దశ భద్రత ఉంటుందని తెలిపారు.

నామినేషన్ వేసే సమయంలో ర్యాలీ నిర్వహించే అభ్యర్థులు ముందస్తుగా సువిధా యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానంతో ర్యాలీలకు అనుమతి ఇచ్చి, అవసరమైన భద్రత కల్పిస్తామని అన్నారు.

సమీకృత జిల్లా కలెక్టరేట్ వద్ద ఎంట్రీ, ఎగ్జిట్ వేర్వేరు






పాయింట్లు ఏర్పాటు చేశామని, ఎగ్జిట్ పాయింట్ వద్ద వాహనాల పార్కింగ్ సౌకర్యం కల్పించామని, నామినేషన్ దాఖలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అభ్యర్థులు సైతం తమ వంతు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ కోరారు.

ఈ కార్యక్రమంలో ఏ.సి.పి. క్రిష్ణ, సి.ఐ. క్రిష్ణ, తహసిల్దార్ రాజ్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాస్, సంబంధిత పోలీస్, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ కళ్యాణ రామాలయ వసంత నవరాత్రోత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం డి. నాగవరం గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం దేవాలయ కమిటీ వారు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ యొక్క నవరాత్రోత్సవాలు 9వతారీకు ఏప్రిల్ నుండీ19వతారీకు ఏప్రిల్ వరకు నవరాత్రోత్సవాలు నిర్వహించబడిననీ దేవాలయ కమిటీ వారు తెలియజేసారు.దీనిలో భాగంగా 16వ తేదీన మంగళవారం రోజున ఉదయం 8గంటలకు శ్రీరాముల వారి మహా స్నసనాము.సాయంత్రం 7గంటలకు మహిళలచె శ్రీరాములవారి గుడి గోపురానికి సమస్త హారతి తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.అదేవిధంగా 17వ తేదీన బుధవారం రోజున ఉదయం 8గంటల 30నిమిషాలకు ఉత్సవమూర్తులకు పంచామృత అభిషేకం,మంగళ స్నానం,సహస్రనామ పుష్పార్చన ఉదయం 10 గంటల 30నిమిషాలకు ఎదురుకోళ్ళు గ్రామ పెద్దలచే జరుపబడును.ఉదయం 11 గంటల 15 నిమిషాలకు తలంబ్రాలబియ్యం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థాన కమిటీ అధ్యక్షులు దాచేపల్లి మనోహర్ గుప్త సునిత దంపతుల మరియు సురుగురాజమ్మజంగయ్య గౌడ్ (ఎంపిటిసి )దంపతులచే నిర్వహించబడును.ఉదయం 12 గంటల 15 నిమిషాలకు అభిజిత్ లగ్న ముహూర్తమున శ్రీ సీతారామచంద్రస్వామి వారల దివ్య కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా ఘనంగా జరుపబడునని దేవాలయ కమిటీ వారు తెలియ జేసారు.అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం.సాయంత్రం 6గంటలకు స్వామి వారి గరుడ సేవ,పవళింపు సేవ నిర్వహించ బడును.తేదీ 18వ తేదీన గురువారం రోజున ఉదయం 8 గంటల 30 నిమిషాలకు హనుమత్ సేవ సాయంత్రం 6 గంటలకు మహా ప్రసాదం (లడ్డు) దాతలచే పూజా కార్యక్రమాలు రాత్రి 7 గంటల 30 నిమిషాలకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.19 వ తేదీన శుక్రవారం రోజున ఉదయం 3 గంటలకు తెల్లవారు జామున హెూమం, దిష్టికుంభం,రథోత్సవం కేరళ వాయిద్యంతో జరుపబడును. ఉదయం 10 గంటలకు చక్ర స్నానం వసంతోత్సవం అనంతరం స్వామివారి మహానివేదన,హారతి,మంత్ర పుష్పం ఆశీర్వచనం శ్రీ స్వామివారి తీర్థ ప్రసాద వినియోగం జరుపబడునని దేవాలయ కమిటీ వారు తెలియజేసారు. ఈ యొక్క కార్యక్రమాలకు గ్రామ ప్రజలు,పెద్దలు ప్రతి ఒక్కరు వచ్చి స్వామివారి కళ్యాణ కార్యక్రమాన్ని కనులార చూసి తరించవలసిందిగా దేవాలయ కమిటీ వారు ఆహ్వానం మరియు స్వాగతం పలుకుతున్నారు.

### గుత్తి కోయల గ్రామాన్ని సందర్శించిన

# జిల్లా ప్రత్యేక అధికారి - సురేందర్ మోహన్

ప్రజా గొంతుక న్యూస్ /ఏప్రిల్ 16 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం)

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం మేరకు ఈ సంవత్సరం వేసవి లో అధిక ఉష్ణోగ్రత ఉన్నందున త్రాగునీటి సమస్య వచ్చే అవకాశం ఉందని ముందస్తు సమాచారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లాకు ప్రత్యేక అధికారులను నియమించిన భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు నియమించిన ప్రత్యేక అధికారి సీనియర్ ఐఏఎస్ అధికారి అయిన సురేందర్ మోహన్ నేడు చుంచుపల్లి మండలంలోని పెనగడప గ్రామపంచాయతీ లోని గుత్తి కోయ ఆవాస గ్రామమైనటువంటి జగ్గారం గ్రామాన్ని సందర్శించడం జరిగినది. పెనగడప గ్రామపంచాయతీ పరిధిలోని జగ్గారం గడ్డి గుప్ప పాలవాగు మద్రిగూడెం గ్రామాల యందు జిల్లా కలెక్టర్ చొరవతో ఏర్పాటు చేసినటువంటి చేతిపంపులను మరియు జగ్గారం గ్రామంలో గ్రామస్తుల తోటి వారి సమస్యలను మరియు ఈ చేతి పంపులు వేయకముందు త్రాగునీరు ఏ విధంగా తెచ్చుకునేవారు అని మాట్లాడారు. అనంతరం ఐకెపి విభాగం ఈజీఎస్ విభాగం ఏఎన్ఎం ఆశాలు అంగన్వాడి విద్యాశాఖ ఫారెస్ట్ అధికారులు మొదలగు వారి తోటి వారు ఏ విధంగా ఈ ఆవాస గ్రామాలకు వారు అందిస్తున్న సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులను కూడా వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారులకు గ్రామస్తులకు సమన్వయం తోటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన చేతిపంపులు పరిశీలించినారు గ్రామంలో స్వచ్ఛంద సేవా సంస్థ తోటి నిర్వహించబడుతున్న చిన్నపిల్లల స్కూలు మరియు అంగన్వాడి స్కూల్ లను పరిశీలించి విద్యార్థులు టీచర్లు అందరితోటి కూడా మాట్లాడి అన్ని రకాల సమస్యలను తెలుసుకొని విద్యార్థులతో కూడా వారు నేర్చుకున్నటువంటి విద్యను అడిగి తెలుసుకున్నారు . ఈ కార్యక్రమంలో వీరి వెంట మెరుగు విద్యాచందన డి ఆర్ డి ఓ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తాసిల్దార్ పానెం కృష్ణ, ఎంపీడీవో వీడివి అశోక్ కుమార్, ఎంపీఓ గుంటి సత్యనారాయణ, డి



ఈ ఆర్డబ్ల్యూఎస్ సాయిబాబు, ఏఈ మిషన్ భగీరథ వసంత, ఈజీఎస్ ఏపీవో రఘుపతి, ఏపీఎం ఐకెపి రామకృష్ణ, ఫారెస్ట్ అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శి డి హనుమంతు, ఏఎన్ఎంలు ఆశాలు అంగన్వాడీ టీచర్లు తర్వాత గ్రామస్తులు గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామపంచాయతీ గుమస్తా సత్యం, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు. అనంతరం రుద్రంపూర్ లోని హై స్కూల్ ను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులతోటి స్థానిక కమిటీ సభ్యుల తోటి స్కూల్ హెడ్మాస్టర్ టీచర్స్ విద్యార్థుల తోటి ముఖాముఖి మాట్లాడి తర్వాత పాఠశాల పంచాయతీ ఆవరణలో పారిశుద్ధ్య పరిస్థితిని పరిశీలించారు. పాఠశాల ఆవరణలో పాఠశాల బయట పరిస్థితులను మరియు పాఠశాలలో గల భోజనశాలను వంటగదిని మూత్రశాలను మరుగుదొడ్లను క్షుణ్ణంగా పరిశీలించి అన్నిటితో సంతృప్తి చెందడం జరిగినది.

## ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా రాజకీయ పార్టీలు వ్యవహరించాలి.



రాజకీయ పార్టీల నాయకులతో ఆర్డీవో సమావేశం.

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

షాద్ నగర్:రాజకీయ పార్టీలన్నీ ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని ఈ విషయంలో ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని ఆర్డీవో అన్నారు.మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ%ొ%.పార్లమెంట్ ఎన్నికల నియమావళి ప్రకారం రాజకీయ పార్టీలు,సభలు అనుమతులకు ఇతర కార్యకలాపాల కోసం వచ్చే దరఖాస్తులను ఎన్నికల నియమాలు లోబడి అనుమతులు మంజూరు చేస్తుందని తెలిపారు.

## నేటి నుంచి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు

.ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు.

మండలంలోని కొప్పోలు గ్రామంలో ఈనెల 17 నుంచి 21 వరకు శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ చైర్మన్ అయిత గోని పరమేష్ గౌడ్ తెలిపారు 17న సుప్రభాతం విగ్నేశ్వర ప్ర తకాల పూజ గరుడ ముద్ద ఎదుర్కోలు 18న శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం పూజా కార్యక్రమాలు తీర్థ ప్రసాదములు గరుడసేవ భజన బృందం చే కోలాట సాంస్కృతిక కార్యక్రమాలు 19న పూజా హరిత కార్యక్రమం ఇరువైన రథోత్సవం వసంతోత్సవం మంత్రపుష్పం శేష వాహన సేవ తదుపరి కోలాట భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు 21న ఆదివారం ఉదయం బోనాల నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## బిజెపి కార్యకర్తల విస్తృత సాయి సమావేశం



ప్రజా గొంతుక వనపర్తి జిల్లా

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షులు బచ్చురాం అధ్యక్షతన ఏర్పాటు చేసిన బిజెపి కార్యకర్తల విస్తృత సాయి సమావేశంలో బిజెపికి ఓటేసి గెలిపించాలని భరత్ ప్రసాద్ గెలిపించాలని కోరడం జరిగింది ముఖ్య అతిథులుగా వనపర్తి జిల్లా అధ్యక్షులు నారాయణ జిల్లా పరిషత్ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్ పార్లమెంట్ ప్రవీణ్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు శ్రీశైలం పాల్గొన్న ప్రపంచం మొత్తం విశ్వ గురువు పిలవబడే నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రి అవుతారన్నారు
ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. అదేవిధంగా మన దేశం పైకి టెర్రరిస్టులు ఇతర దేశాల అక్రమ చొరబాటుదారులు మన దేశంలోకి రావాలని ఆలోచన చేస్తేనే సగం భయపడే స్థాయికి నరేంద్ర మోడీ మన దేశ భద్రతను అంతలా పటిష్టం చేశారన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న చిన్న సన్నకారు రైతులకు ఆర్థిక సాయం అందించేందుకు సంవత్సరానికి 6000 రూపాయలు నేరుగా రైతుల ఖాతాల్లో వేస్తున్నారు. వందే భారత్ రైలు తీసుకొచ్చారన్నారు
విశ్వవిద్యాలయాలు సంఖ్య పెరిగిందన్నారు అలాగే పరిశ్రమలు వచ్చాయన్నారు. 500 ఏళ్ల నుంచి నిర్మాణం కానీ అయోధ్య రామాలయం ప్రధాని మోడీ నిర్మించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కుమారస్వామి, సుమిత్రమ్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయన్న, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్మ శామ్యూల్, జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, జిల్లా ఐటీ సెల్ కన్వీన ర్ విజయ్ కుమార్, మహిళా మోర్చా మాజీ జిల్లా అధ్యక్షురాలు కల్పన, పద్మమ్మ, వనపర్తి పట్టణ బూతు అధ్యక్షులు ఇన్చార్జిలు, మరియు నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వడదెబ్బతో ఉపాధి కూలి వెంకటమ్మ మృతి



-నివాళులర్పించిన ఎమ్మెల్యే కూనంనేని

- ఉపాధి పనులవద్ద వేసవి చేపట్టాలి : కూనంనేని

ప్రజా గొంతుక న్యూస్/ ఏప్రిల్ 16/

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా(చుంచుపల్లి ) వడదెబ్బకు గురై చుంచుపల్లి మండలం, పెనుబల్లి గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలి, గిరిజన మహిళా బూరుగు వెంకటమ్మ (55) మంగళవారం మృతవాత పడింది. విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పెనుబల్లి గ్రామంలోని వెంకటమ్మ గృహాన్ని సందర్శించి నివాళులర్పించారు, కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ వేసవి యెండల తీవ్రత రోజురోజుకు పెరుగుతోందని, ప్రమాదకర పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. అధికారులు పనులు జరిగే ప్రాంతాల్లో వేసవి రక్షణ చర్యలు చేపట్టాలని, వారికి కావాల్సిన రెస్టు షెల్టర్లు, టెంట్లు, త్రాగునీరు, ఓఆర్ఎస్, ప్రాధమిక చికిత్స కిట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు, జరిగిన సంఘటనను ఫోన్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మృతురాలి కుటుంబ కుటుంబానికి ప్రభుత్వం రూ. 20లక్షల నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని, ఉపాధి అధికారులు పనులు జరిగే క్షేత్రాలను సందర్శించి పనులను, రక్షణచర్యలను పర్యవేక్షించాలని కోరారు. జిల్లా కలెక్టరుతో తోపాటు సంబంధిత జిల్లా అధికారులు ఉపాధి పనులపై ద్రుష్టి సారించి కూలీలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలకు ఆదేశించాలని కోరారు. నివాళులర్పించినవారిలో నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచి రెడ్డి శ్రీను, నర్సింహారావు, భూలక్ష్మి, భద్రమ్మ, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్ల పట్టివేత

పెద్దవంగర ఏప్రిల్ 16(ప్రజా గొంతుక )

మంగళవారం ఉదయం గొట్టిపర్తి గ్రామ శివారులో గల బయన్న వాగునుంచి ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా బొమ్మకల్లు శివారులో కంద్య తండా వద్ద రెండు ట్రాక్టర్లను పట్టుకొని

పాల నరేష్ మరియు షేక్ అక్బర్ ఆర్ ఓ గొట్టిపర్తి అను ఇద్దరు వ్యక్తులు రెండు ట్రాక్టర్ల పైన కేసు నమోదు చేయనైనది అని ఎస్సై బానోత్ మహేష్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## అగ్నిమాపక వారోత్సవాలు



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

అగ్ని మాపక వారోత్సవాలలో బాగంగా మంగళవారం రోజున గాంధీ పార్క్ దగ్గరలో ఉన్న వాసవి మెటర్నిటీ హాస్పిటల్ నందు సిబ్బందికి అగ్ని ప్రమాదం సంభవించినపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు చేపట్టవలసిన నివారణ చర్యల గురించి వివరించనైనది. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ అగ్నిమాపక సిబ్బంది ఆర్ అనిల్ కుమార్,సిఇచ్ జితేందర్ కుమార్ టీ ప్రసాద్, ఎస్కె సలీం సీఇచ్ నరసింహా పాల్గొన్నారు.

## కాంగ్రెస్లో చేరిన ఎంపీటీసీ సామ రామ్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 16 వలిగొండ ప్రజా గొంతుక ప్రతినిధి

వలిగొండ మండలంలోని. ముద్దాపురం గ్రామానికి చెందిన ఎంపీటీసీ సామ రాంరెడ్డి ఆయనతోపాటు తాజా మాజీ సర్పంచ్ ఉప్పల్ రెడ్డి తో కలిసి మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు సామరామ్ రెడ్డి మాట్లాడుతూ. తాను సొంత పార్టీలోకి రావడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు.

## పెద్ద వంగర మండల ఎంపీపీ గా బాధ్యతలు స్వీకరించిన కల్పన రాజు యాదవ్



పెద్దవంగర ఏప్రిల్ 16(ప్రజా గొంతుక )

పెద్దవంగర మండల పరిషత్ అధ్యక్షురాలుగా అవుతాపురం గ్రామ ఎంపీటీసీ సభ్యురాలు కల్పన రాజు యాదవ్ బాధ్యతలు స్వీకరించారు గత నెల 23వ తేదీనప్రవేశ పెట్టబడిన అవిశ్వాస తీర్మానంలో పదవిని కోల్పోయిన రాజేశ్వరి స్థానంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తనకు సహకరించిన పాలకుర్తినియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి కి పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా తనకు సహకరించిన ఎంపిటిలు బానోత్ రవీందర్,బానోత్ విజయ,ఎర్ర సభిత,ఈరంటీ అనురాధ,మెట్టు సౌజన్య లకు మండల నాయకులకు కూడా కృతజ్ఞతలు తెలిపారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే స్థానిక నాయకుల అధికారుల సహకారంతో మండల పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేస్తానని తెలిపారు.

## 2,500 పుస్తకాలు చదివిన అపరమేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తి ని సన్మానించిన హై 5యూత్ ఫౌండేషన్



ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం

కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు మండలంలో అంబేద్కర్ 133వ జయంతి పురస్కరించుకొని మండలానికి వచ్చిన తెలంగాణ అపరమేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తికి హై 5యూత్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షురాలు కొల్లిపర అనసూయ వారి భర్త పార్థసారథి హై 5యూత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ గోత్రు నాగబాబు, హై 5యూత్ ఫౌండేషన్ సెక్రటరీ కళివరపు రంగారావు, హై 5యూత్ ఫౌండేషన్ సభ్యులు మద్దాల వెంకటేశ్వరరావు వాసవి జాగృతి ఇంటర్నేషనల్ సభ్యులు కుటుంబరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల అవగాహన చాలా ముఖ్యం




తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ మరియు పీజీ కళాశాల షాద్ నగర్ లో ఆరోగ్య శిబిరం

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి:

తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ మరియు పేజీ కళాశాల షాద్ నగర్ లో ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా 320 మంది విద్యార్థులకు మరియు 42 మంది అధ్యాపకులకు రక్త పరీక్షలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో బూర్గుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి డాక్టర్ రాఘవేందర్ మరియు డాక్టర్ జయప్రకాష్ గార్ల తో పాటు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నీతా స్టాఫ్ నర్స్ దీపిక మరియు శ్వేత తో పాటు కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగానే విద్యార్థినిలకు వ్యక్తిగత పరిశుభ్రత మరియు నెలసరి సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

# మనిషీ మానవతా విలువలు కోల్పోవద్దు....




## శ్రీ సీతారాముల కళ్యాణ వైభోగం

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

కళ్యాణం కళ్యాణం
శ్రీ సీతారాముల కళ్యాణం
చూతము రారండి జనులారా
సంబరం సంబరం
ప్రతి గ్రామంలో సంబరం
ఆ కళ్యాణ వైభోగం
కమనీయం రమణీయం
భువిలోన వైభోగం
ఈ దివిలోన ఆనందం,,,
శ్రీ రాముని జననం
ఈ లోకానికి వరం
ధైర్యశాలీ ధీరుడు
అందరికీ మార్గదర్శనం
కష్టాలను ఎదుర్కొనువాడు
గుణంలో సౌమ్యుడు
రూపంలో నిత్య చంద్రుడు
అన్నదమ్ములకు ఆదర్శం,,,
ఆత్మీయులకు ధైర్యం
అందరి బంధువయ్య
ఓ అయోధ్య రామయ్య
తల్లిదండ్రుల పట్ల భక్తి గలవాడు,
గురువుల మాట యవ్వదాటని
జగదేకవీరుడు శ్రీ రాముడే
వినయ విధేయ రాముడు
మా అయోధ్య రాముడు,,,
ఏకపత్నీవతుడు సీతారాముడు
అన్నదమ్ముల పట్ల
ఆప్యాయత,అనురాగం గలవాడు
కష్టలెన్నెదురైనా ఓర్పుతో నేర్పుగా
విజయం సాధించిన దశరథ
రాముడు,
అందరికీ ఈ లోకంలో
ఆదర్శప్రాయుడు
అందరివాడు ఆ శ్రీ రాముడే,,,
ఆ అయోధ్య రామయ్య
కళ్యాణం అంగరంగ వైభవంగా
నేడు ఈ భూలోకంలో
మన కనులకు ఇంపుగా
విన్నుల విందుగా
లోక కళ్యాణార్థమై
విశ్వమంతా వీక్షిస్తుండగా
పూల వర్షం కురువగా
శ్రీ సీతారాముల కళ్యాణం
చూతము రారండి
ఓ హిందువులారా,,,









### అక్షిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు - సన్నీ కుమార్

ప్రజా గొంతుక ఏప్రిల్ 16 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి గడ్డం వెంకటేష్

సామాజిక సేవ డబ్బు ఉన్నవాళ్లు మాత్రమే చేసేది కాదని మనసు ఉన్న ప్రతి ఒక్కరూ తమకు ఉన్నదాంట్లో కొంచం లేనివారికి ఇస్తే సమాజం లో మార్పు తప్పకుండా వస్తుందని ఆశ భావం వ్యక్తం చేసిన సన్నీ కుమార్ రాపాక... ఉన్నత చదువు ఎం ఎస్ సి చదువుకునీ సమాజలో స్త్రీ ల పుట్టుక ఒక శాపం గా భావించే సమాజాన్ని వ్యతిరేకిస్తూ అలాంటి వారిలో ఎప్పటికైనా మార్పు రావాలని తనకు కూతురైన అక్షిత పేరు మీద 2015 లో అక్షిత ఫౌండేషన్ అనే సంస్థను స్థాపించి కొన్ని వేల మందికి సహాయాన్ని అందిస్తూ ముందుకు సాగుతున్న సన్నీ కుమార్ రాపాక,సమాజం లో తమవంతు భాద్యతలు నిర్వహించాలనే సదుద్దేశంతో ఎంతో మందికి మార్గదర్షకంగా నిలుస్తు తనకు తోచినంతలో ఉచితంగా వందల మందికి అన్న దాన కార్యక్రమాలు,పదుల సంఖ్యలోఆర్థిక సహాయాలు,కొన్న వందలమంది కుటుంబాలకి నిత్యవసర సరుకుల పంపిణీ,వందల సంఖ్యలో ప్రభుత్వ పాటశాల విద్యార్థులకు ఉచితంగా బాగ్ లు,నోట్ పుస్తకాలు,షూస్,స్టేషనరీ అందజేయటం,బడికి రాని 120 మంది పిల్లల తల్లితంద్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిని స్కూల్ లో చేర్పించడం, వందల మంది నిరుపేదలకు బట్టలు మరియు దుప్పట్లు పంచటం,వేసవి కాలం లో చలివెంద్రాలు ఏర్పాటు చేయటం,అనారోగ్యం తో బాధ పడుతున్న 100 మందికి పైగా వృద్ధులను హాస్పిటల్ లో చేర్పించటం,మెడికల్ క్యాంపు లు ఏర్పాటు చేయటం,పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన వారికి ప్రోత్సాహకాలు గా బహుమతులు అందజేయటం,క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రీడా సామగ్రి అందజేయటం లాంటివి కాకుండా సమాజం లో మార్పును తెస్తు కొన్ని కార్యక్రమాలను నిర్వహిస్తు నేరుగా ప్రజలే ఆపదలో ఉన్నవారిని ఆదుకునేల చేయటం,బ్లడ్ డొనేషన్ కార్యక్రమాలు,ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యలు పరిష్కరించేలా కృషి చేయటమే కాకుండా కాకుండా సమాజంలో జరిగే అవినీతిని ప్రశ్నిస్తూ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్న సన్నీ కుమార్ రాపాక గారిని పలువురు ప్రశంసిస్తున్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైంది

# -ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

### కలెక్టరేట్ కార్యాలయంలో ఓటర్ సెల్ఫీ పాయింట్ ప్రారంభం

ప్రజాగొంతుక న్యూస్/ ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు ఏప్రిల్16: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైందని, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటును ఉపయోగించుకో వాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.

మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఓటర్ సెల్ఫి పాయింట్ ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి , అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ తో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేను ఎన్నికలలో "నేను కచ్చితంగా ఓటు వేస్తాను" అని, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు మే 13వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకో వాలని అన్నారు.

జిల్లాలో ఓటింగ్ శాతం పెరిగేలా అందరూ ఓటు హక్కు ను ఉపయోగించుకోవాలని ,లోక్ సభ ఓటింగ్ శాతం పెంచే విధంగా ప్రజలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్, ఏపీడి ఈజీఎస్ వెంకటనారాయణ , డిపిఎం సతీష్, ములుగు ఏపిఎం పాషా , ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో చేరికలు



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

బహుజన సమాజ్ పార్టీ భువన గిరి పార్లమెంట్ కార్యదర్శి పల్లె లింగస్వామి మునుగొడు ఎమ్మెల్యే భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షములో దాదాపుగా100మంది కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగినది.చేరిన వారిలో కొండమడుగు రాజు,రాష్ట్ర కార్యదర్శిబోల్లేపల్లిఅనిల్,గుండు క్రిష్ణ, సోమారపురవి, బుడక్రిష్ణ,చింతకిందిరమేశ్,కోటమహేందర్,ఉపేందర్, కిరణ్,చెందు,తదితరులు చేరా రు.ఈ చేరికకు సహకరించిన చౌటుప్పల్ జెడ్పీటీసీ చీలుకూరి ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ జిల్లా నాయకులు పబ్బురాజుగౌడ్ కు మన్యవాదములు తెలియజేశారు.

## రామకృష్ణాపూర్ లో. గడపగడపకు నరేంద్ర మోడీ స్టిక్కర్స్.



### మరోసారి దేశంలో మోడీ ఏ ప్రధాని పట్టణ అధ్యక్షులు వేముల అశోక్

ప్రజా గొంతుక న్యూస్

మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ మంగళవారం.భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు 19వ వార్డు 70వ బూతులో బిజెపి పట్టణ అధ్యక్షులు వేముల అశోక్ రామకృష్ణాపూర్ బిజెపి ఇన్చార్జి రెడ్డమోహన్ అధ్యక్షన .శక్తి కేంద్ర ఇన్చార్జి ముద్దసాని శ్రీనివాస్. 70వ బూతు కోఆర్డినేటర్ వేముల సరస్వతి ఆధ్వర్యంలో గడపగడపకు తిరుగుతూ నరేంద్ర మోడీ స్టిక్కర్లను డోర్ డోర్ కు అతికిస్తూ దేశంలో మరోసారి నరేంద్ర మోడీ ని ప్రధానమంత్రి గా గెలిపించాలని పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాసు శ్రీనివాసుని గెలిపించాలని బీ జోన్ వ్యాపారస్తులను కలిసి కేంద్రంలోని నరేంద్ర మోడీ చేస్తున్నటువంటి పథకాలను వివరిస్తూ వచ్చే పార్లమెంట్లో ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరినారు పట్టణంలోని శ్రీనివాస్ నగర్.అబ్రహం నగర్. ప్రగతి కాలనీ. లెనిన్ నగర్. అంబేద్కర్ కాలనీ. బిజోన్ సెంటర్ .సి 2 కోటర్స్ . శేషు పల్లి. అమరావతి. ఉదయం ప్రచారం చేసినారు ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి మాసు సత్యనారాయణ . బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు వైద్య శ్రీనివాస్ . బిజెపి పట్టణ కార్యదర్శి పాకాల ప్రభాకర్. బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి బద్రి సతీష్. బిజెపి మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు పాకాల శ్రీలత. బిజెపి పట్టణ నాయకులు ఉరుసు నరసయ్య. బిజెపి సీనియర్ నాయకులు గజ్జల వెంకన్న . బూతు అధ్యక్షులు మామిడాల రాజయ్య. గాజంగి సంతోష్. బేరాఅశోక్. తదితరులు పాల్గొన్నారు

## ఓపెన్ స్కూల్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

# -ములుగు జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు ఏప్రిల్ 16: ఏప్రిల్ 25వ తేదీ నుంచి మే 2వ తేది వరకు జరుగనున్న ఓపెన్ స్కూల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి. అధికారులను ఆదేశించారు.

మంగళవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్లో ఓపెన్ స్కూల్ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమ న్వయ సమావేశాన్ని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి. నిర్వహించారు.


ఈ సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల్లోకి సెల్ఫోన్లను ఎట్టి పరిస్థితిల్లోనూ అనుమతించవద్దని పేర్కొ న్నారు.పరీక్ష రాసే వారితోపాటు ఇన్విజిలేటర్లు సెల్ఫోన్లు తీసుకెళ్లకుండా చూడాల న్నారు. నిబంధనలను అందరూ పాటించాలని పేర్కొన్నారు. పోలీసులు పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఓపెన్ స్కూల్ ఎస్ఎస్ సీకి సంబంధించిన పరీక్ష కేంద్రాలు ములుగు జిల్లా మూడు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

ఈ మూడు కేంద్రాల్లో 526 మంది పరీక్షలు రాయనున్నా రని పేర్కొన్నారు. అదే విధంగా ఇంటర్ కు సంబంధించిన పరీక్ష కేంద్రాలు ములుగు జిల్లా మూడు ఏర్పాటు చేస్తున్నా మని తెలిపారు. ఇందులో 602 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని చెప్పారు. పరీక్షలు సజావుగా జరిగేలా అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. బస్సుల సౌకర్యం కల్పించాలని, దీంతో పాటు విద్యుత్ కు అంతరాయం కలుగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని



పేర్కొన్నారు. తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా ఎండాకాలం నేపథ్యంలో వైద్య సిబ్బంది ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, మందులను అందుబాటులో ఉంచాలని సూచించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు సజావుగా సాగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రశ్న పత్రాలు, జవాబు పత్రాలు తీసుకెళ్లే సమయంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహ రించాలని సూచించారు. నిర్లక్ష్యంగా మాత్రం వ్యవహ రించవద్దని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ సమావేశం లో జిల్లా విద్యాధికారి పాణిని, జిల్లా కోర్డినేట్ డిఇఓ పాణిని , ట్రాన్కో డివిజనల్ ఇంజనీర్ పి.నాగేశ్వరరావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి పి. వెంకటేశ్వర్లు, టి ఓ ఎస్ ఎస్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ శంకర్ రావు, ప్రభుత్వ పరీక్షల సహాయ నియంత్రణ అధికారి అప్పని జయదేవ్,ఆర్ఎస్ఐ కనకయ్య , డిపో మేనేజర్ శంకర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# తొలిసారి గుంటూరు బరిలో సీపీఐ



## అభ్యర్థిగా జననేత జంగాల
## ఇండియా కూటమి ఒప్పందంలో భాగంగా అవకాశం

రాష్ట్ర రాజకీయాలలో గుంటూరు జిల్లాకు ప్రత్యేక స్థానం ఉంది. అనేక రాజకీయాలకు గుంటూరు వేదికగా నిలిచింది. ఒకప్పుడు రాజకీయ ఉద్దండులుగా ముద్రపడిన అనేక మంది గుంటూరు జిల్లాకు చెందిన వారనడంలో ఎటువంటి సందేహం లేదు. గుంటూరు లోక్‌సభ నియోజకవర్గం 1952లో ఏర్పడింది. ఈ నియోజక వర్గం పరిధిలో తాడికొండ, మంగళగిరి, పొన్నూరు, తెనాలి, ప్రత్తిపాడు, గుంటూరు పశ్చిమం, గుంటూరు తూర్పు శాసన సభా నియోజకవర్గాలున్నాయి. మొత్తం 17,69,225 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 9,13,772 మంది, మహిళలు 8,55,262 మంది, ఇతరులు 191 మంది ఉన్నారు.

గుంటూరు లోక్‌సభ నియోజకవర్గం నుంచి హ్యాట్రిక్ విజయాలు సాధించిన వీరులున్నారు. 1952లో తెనాలి నియోజకవర్గం నుంచి విజయం సాధించి తన విజయపరంపరకు నాంది పలికిన కొత్త రఘురామయ్య గుంటూరు లోక్‌సభ నియోజకవర్గం నుంచి వరుసగా ఐదుసార్లు విజయం సాధించారు. మూడు పర్యాయాలు ఆయన కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. వరుసగా ఆరు పర్యాయాలు లోక్‌సభకు ఎన్నికైన చరిత్ర ఆయనది. ఎన్‌జీ రంగాగా అందరూ పిలిచే గోగినేని రంగనాయకులు ఈ నియోజకవర్గం నుంచి హ్యాట్రిక్ విజయం సాధించారు. ఆయన లోక్‌సభ సభ్యునిగా నాలుగు సార్లు నాలుగు నియోజకవర్గాల నుంచి గెలుపొంది చరిత్రకెక్కారు. 1967లో జరిగిన ఉప ఎన్నికలలో శ్రీకాకుళం లోక్‌సభ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన ఆయన అంతకుముందు 1957 ఎన్నికలలో తెనాలి లోక్‌సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. 1964లో చిత్తూరు నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి గెలుపొందారు. 1980లో గుంటూరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్(ఐ) అభ్యర్థిగా, 1984, 1989 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా విజయం సాధించారు. 1971లో శ్రీకాకుళంలో స్వతంత్ర అభ్యర్థిగా, 1991లో గుంటూరులో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి ఓటమి చెందారు. ఒక పర్యాయం రాజ్యసభకు కూడా ఎన్నికయ్యారు. 1991లో ఈ నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా గెలుపొందిన లాల్ జాన్ బాషా ఒక పర్యాయం రాజ్యసభ సభ్యునిగా ఎన్నికయ్యారు. ఈ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున నాలుగు సార్లు ఎంపీగా ఎన్నికైన రాయపాటి సాంబశివరావు 2014లో నరసరావుపేట నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా గెలుపొందారు. 2019 ఎన్నికల్లో తిరిగి అదే నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున పోటీచేసి ఓటమి చవిచూశారు. జిల్లా ఏతర అభ్యర్థిని కూడా గెలిపించిన చరిత్ర గుంటూరు లోక్‌సభ నియోజకవర్గానికి ఉంది. 2014, 2019 ఎన్నికలలో ఈ నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించిన గల్లా జయదేవ్ చిత్తూరుజిల్లా వాసి. ఆయన తల్లి చిత్తూరు జిల్లా చంద్రగిరి నియోజకవర్గం నుంచి 1989, 1999,2004,2009 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా శాసనసభకు ఎన్నికై మంత్రిగా కూడా పనిచేశారు.


జంగాల అజయ్‌కుమార్


పెమ్మసాని చంద్రశేఖర్



కిలారి వెంకట రోశయ్య



### కమ్యూనిస్టు ఉద్యమాలకు వేదిక

జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన అనేక కమ్యూనిస్టు ఉద్యమాలకు, కార్మిక సంఘాల నిర్మాణాలకు కూడా గుంటూరు జిల్లా వేదికైంది. గొప్ప గొప్ప కమ్యూనిస్టు యోధులు గుంటూరు కేంద్రంగా అనేక భూ పోరాటాలు నిర్వహించి పేదలకు గూడు కల్పించారు. రాష్ట్ర స్థాయి కార్మిక సంఘాల ఏర్పాటులోనూ గుంటూరు భాగస్వామిగా ఉంది. 'రాజకీయ ఉద్దండుల ఖిల్లా... గుంటూరు జిల్లా' అనే పేరుకు తగ్గట్టుగానే దేశంలో అత్యంత కీలకమైన పార్లమెంట్ ఎన్నికలలో సైతం గుంటూరు రాజకీయ ప్రముఖులు తమ మార్క్ చూపించే వారు. అయితే సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ గుంటూరులో వివిధ శాసనసభ స్థానాలలో పోటీ చేసింది. పార్లమెంట్ స్థానంలో పోటీకి దిగలేదు. నేడు ఆ వెలితి తీరింది. అయితే, జిల్లాలోని తెనాలి లోక్‌సభ నియోజకవర్గం నుంచి సీపీఐ అభ్యర్థిగా కొల్లా వెంకయ్య పోటీచేసి విజయం సాధించారు. గుంటూరు నుంచి పార్లమెంట్‌కు కంకి కొడవలి గుర్తుపై పోటీ చేయడానికి తొలిసారి 2024 ఎన్నికల రూపంలో అవకాశం లభించింది. ఇండియా కూటమి పార్టీలు అయిన కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, ఆమ్ ఆద్మీ తదితర పార్టీల మధ్య కుదిరిన అవగాహనలో భాగంగా గుంటూరు పార్లమెంట్ నుంచి సీపీఐ అభ్యర్థి పోటీ చేయనున్నారు. రాష్ట్రంలో పార్లమెంట్‌కు సీపీఐ పోటీ చేస్తున్న ఏకైక స్థానం గుంటూరు కావడం విశేషం. సమస్యలపై పోరాడే వ్యక్తిగా జిల్లా వాసులకు సుపరిచితుడైన సీపీఐ గుంటూరు జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్‌ను సీపీఐ తమ అభ్యర్థిగా ప్రకటించింది.

తెలుగుదేశం పార్టీ నుంచి ప్రవాసాంధ్రుడు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ బరిలో నిలుస్తున్నారు. ఆయన వైద్య రంగం నుంచి వచ్చిన వ్యక్తి. 2014వ సంవత్సరంలో నరసరావుపేట పార్లమెంట్ స్థానం నుంచి టీడీపీ అభ్యర్థిగా ఆయన పేరు ఖరారు అయినప్పటికీ చివరి దశలో మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో రాయపాటి సాంబశివరావుకు టికెట్టు కేటాయించారు. వైసీపీ అభ్యర్థిగా కిలారి వెంకట రోశయ్య పేరును అధిష్ఠానం ఖరారు చేసింది. ఆయన వ్యాపార రంగం నుంచి వచ్చిన వ్యక్తి. ప్రస్తుతం రోశయ్య గుంటూరు పార్లమెంట్ పరిధిలోని పొన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్నారు. రాజకీయ సమీకరణాలలో భాగంగా వైసీపీ అధిష్ఠానం రోశయ్యను గుంటూరు పార్లమెంట్ అభ్యర్థిగా నిలబెట్టింది.



## సత్యమిదేరా...!

ఓరోరీ ఓటరన్నా
నేచెప్పేది వినరన్నా
ఐదేళ్లకోసారి వస్తాంరా
నీవే మాకు దిక్కురా
ఏం చేశారని అడగకురా
బిక్కముఖంతో చస్తాంరా
చేయిచాచు తాయిలంరా
మాగుర్తుకే బటన్‌నొక్కరా
శరగోపం ఘనాపాటిలంరా
బూడిదిస్తాం మూటగట్టరా
మద్యానికి లోటుండదురా
మంచినీరు అడగొద్దురా
గూటికి చేర్చేది గోరంతరా
కొండంత కొల్లగొడతాంరా
హామీల పన్నీరు చల్లుతాంరా
మాయాలోకంలో తిరుగాడరా
ఉద్యోగులను ఊరిస్తాంరా
గద్దెనెక్కి ఉసురుతీస్తాంరా
అబద్ధాలే అభిమతంరా
అధికారం వారసత్వంరా
పార్టీలు మారడం హక్కురా
ఊసరవెల్లి చెప్పేదీ అదేరా
నిజం మా నోట రాదురా
మాయ చేసి చూపుతాంరా
కులమతాల చిచ్చుపెడతాంరా
ఓట్లు దండుకుంటాంరా
కుర్చీపైనే కన్నేస్తాంరా
అడ్డొస్తే వెన్నుపోటేరా
నీతినిజాయతీలు ఉండవురా
రాజకీయం నేర్పేదదేరా
బూటకపు మాటలు జన్మహక్కురా
దోచుకోవడం పేటెంటురా
ప్రతిపక్షంలో తిట్టుకుంటాంరా
ఏకపక్షంలో కౌగిలింతలేరా
ఎదురుపడితే కరచాలనమేరా
మరుగున కత్తులు దూస్తాంరా
ప్రచారంలో దుమ్మెత్తిపోస్తాంరా
అధికారం దక్కించుకుంటాంరా
దేశభక్తి కురిపిస్తాంరా
దేశాన్నే దోచుకుంటాంరా
తలరాత మారుస్తాంరా
నెత్తిపై బారెడప్పపెడతాంరా
కమ్యూనిస్టులే నిఖార్సైన నేతలురా
గొంతెత్తి చాటినా వినవుగదరా!

గోల్కొండ బాబూరావు, విజయవాడ
8688061313

# ఎన్నికలు బహిష్కరిస్తాం
## 'మూల స్వయంవరం' ఓటర్లు

మా సమస్యలు పట్టకుంటే మేము ఓటు ఎందుకు వేయాలి? అందుకే ఈసారి ఎన్నికలను బహిష్కరిస్తున్నాం' అని విశాఖపట్నం, పెందుర్తి నియోజకవర్గం పరిధిలోని మూల స్వయంవరం గ్రామ ప్రజలు ప్రకటించారు. కాలుష్య రహిత ప్రాంతానికి తమ గ్రామాన్ని తరలించేది ఎప్పుడంటూ ప్రశ్నించారు. సింహాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ వల్ల కాలుష్య కోరల్లో చిక్కుకొని, వ్యాధుల బారిన పడుతున్నట్లు తెలిపారు. తమ సమస్య పరిష్కారం కోసం రాబోయే సార్వత్రిక ఎన్నికలను బహిష్కరించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. తమకు పునరావాసం కల్పించడంలో అధికారుల నిర్లక్ష్యాన్ని, వైఫల్యాన్ని ఎండగట్టారు. కాలుష్య కాటుకు గురవుతూ.... పరిశుభ్రమైన మంచినీటికీ నోచుకోవడం లేదని, కనీస మౌలిక వసతులు లేవని... మూత్రపిండాల వ్యాధులలో బాధపడుతున్నామని గగ్గోలు పెట్టారు. గ్రామంలోని రామాలయం వద్ద ఆదివారం సభ నిర్వహించుకొని తమ సమస్యను ఎలా పరిష్కరించుకోవాలని చర్చించిన ప్రజలు... ఎన్నికలను బహిష్కరించాలన్న నిర్ణయానికి వచ్చారు. తొలుత అన్నం నూకాలమ్మ మాట్లాడుతూ సింహాద్రి ప్లాంట్ వల్ల ఉచితంగా విద్యుత్ లభించదుగానీ ఏళ్ల తరబడి దాని కాలుష్యాన్ని భరిస్తున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రస్తుతం అమలవుతున్న సీఎస్ఆర్ ప్రాజెక్టులకు మించిన కాలుష్యం ఈ ప్లాంట్ వల్ల ఉన్నట్లు కె.బాబురావు తెలిపారు. దీనిపై జాతీయ మానవ హక్కుల కమిషన్, జాతీయ హరిత ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేయాలని మురిసా అప్పారావు సూచించారు. రెండు దశాబ్దాలుగా అనేక సమస్యల సుడిగుండంలో గ్రామం చిక్కుకొని ఉన్నా పట్టించుకునే నాథుడే కరవయ్యాడని విష్ణు కాపులరెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. పునరావాసం కల్పిస్తామని హామీనిచ్చిన నాయకులు ఆ దిశగా చర్యలు తీసుకోవడంలేదన్నారు. థర్మల్ ప్లాంట్ వల్ల కలిగే ధ్వని కాలుష్యంతో వినికిడి లోపాలతో గ్రామ ప్రజలు బాధపడాల్సి వస్తోందని ఎం.చంద్రశేఖరన్ అన్నారు. తమకు కాలుష్య రహిత ప్రాంతంలో పునరావాసం కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నదని, ఇది తక్షణమే జరగాలని గ్రామ పెద్దల్లో ఒకరైన బండా అప్పలనాయుడు డిమాండ్ చేశారు. న్యాయం జరిగేంత వరకు గ్రామంలో ఎన్నికల ప్రచారం కోసం వచ్చే రాజకీయ పార్టీలను బహిష్కరించాలని నిర్ణయించినట్లు కాపులరెడ్డి కొండబాబు ప్రకటించారు. మెరుగైన భవిష్యత్ కోసం కాలుష్య రహిత ప్రాంతంలో పునరావాసాన్ని కల్పించాలంటే తామంతా ఒకే మాటపై ఉండాలని, ఎన్నికలను బహిష్కరించాలని గ్రామ ప్రజలు తీర్మానించారు.


నిస్వార్థ ప్రజానాయకుడు
# పులుపుల వెంకట శివయ్య

**కార్యదక్షత కమ్యూనిస్టుల లక్షణం. కష్టాల్లోనూ కార్యోన్ముఖులు కావడమే వారి నైజం. లక్ష్య సాధనలో అలుపెరుగక సాగడమే వారి ఆదర్శం. అటువంటి బాటలోనే సాగిన తొలితరం కమ్యూనిస్టుల్లో ఒకరు కామ్రేడ్ పులుపుల వెంకట శివయ్య. జైలు జీవితంలోనూ కాలాన్ని వృథా చేయకుండా మార్క్సిస్టు బోధనలతో ఎందరినో అభ్యుదయపథాన సాగేలా ప్రోత్సహించారు. ఎమ్మెల్యేగా రెండుసార్లు పదవిని చేపట్టినా దాన్ని ప్రజల కోసమే ఉపయోగించి నిస్వార్థ ప్రజానాయకుడుగా వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు.**

పులుపుల వెంకట శివయ్య పల్నాడులోని వినుకొండలో 1910 నవంబరు 14న జన్మించారు. తల్లిదండ్రులు కోటమ్మ, భగవాన్లు. 1930 శాసనోల్లంఘనోద్యమంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించారు. 1932లో పై చదువుల కోసం బెనారస్ జాతీయ విశ్వవిద్యాలయంలో చేరారు. అక్కడ కామ్రేడ్స్ చంద్ర రాజేశ్వరరావు, పోలేపెద్ది నరసింహమూర్తి, పీవీ రాఘవయ్యలతో కలిసి కమ్యూనిస్టు గ్రూపుతో సంబంధాలు పెట్టుకున్నారు. రాజేశ్వరరావుతో కలిసి బేసిక్ ప్రిన్సిపుల్స్ ఆఫ్ సోషలిజం, ఎబిసి ఆఫ్ కమ్యూనిజం, కమ్యూనిస్టు మ్యానిఫెస్టో, స్టేట్ అండ్ రివల్యూషన్, మీరట్, థీసిస్ లాంటి సిద్ధాంత గ్రంథాలను అధ్యయనం చేశారు. 1934లో పరీక్షలు పూర్తయిన తరువాత ఒక ట్రంకు పెట్టెడు మార్క్సిస్టు సాహిత్యంతో నేరుగా తెనాలి వెళ్లి పోలేపెద్ది నరసింహమూర్తికి అందజేశారు. కామ్రేడ్స్ దుర్భా కృష్ణమూర్తి, అమరవాది కృష్ణమూర్తి, చతుర్వేదుల పార్థసారధి, మాడభూషి వెంకటాచారితో కలిసి కార్మిక హక్కులు, సామ్రాజ్యవాద దోపిడీ, కాంగ్రెస్ మితవాద ధోరణులపై కరపత్రాలు పంచేవారు. పార్టీపై నిషేధం ఉన్న కారణంగా బాహాటంగా ప్రచారం చేయడానికి వీలుగా గుంటూరులో ప్రభుత్వ నిర్బంధాన్ని పోలీసులు, సీఐడీల నిఘాని తట్టుకొని పార్టీ కార్యకలాపాలు సాగించేందుకు కామ్రేడ్ నండూరి ప్రసాద రావుతో కలిసి 'ఫ్రెండ్స్ హోం' పేరుతో గుంటూరు బ్రాడీపేట 4వ లైనులో భోజన హోటల్ ప్రారంభించారు. ఉదయం, సాయంత్రం భోజన ఏర్పాట్లు, రాత్రిళ్లు కార్మికవాడల్లో ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలు, ఎసి కాలేజి విద్యార్థులను కలిసి వారికి సోషలిస్టు సిద్ధాంతాలను బోధించి పార్టీ కార్యకర్తలుగా తయారుచేయడం ఆయనకు నిత్యకృత్యమైంది. కామ్రేడ్స్ ఏటుకూరు బలరామమూర్తి, వెంపటి శ్రీనివాసమూర్తి, ఎంవీ సుబ్బారావు, డీవీ అప్పారావు, నాళం నరసింహారావు, అమరవాది, సీపీ సారథి వంటివారు ఈ విధంగా (1937 నాటికి) పార్టీలోకి వచ్చినవారే. ఉప్పు సత్యాగ్రహంలో ఏడాది జైలు శిక్ష తరువాత రెండో ప్రపంచ యుద్ధ కాలంలో గృహనిర్బంధం నుంచి తప్పించుకుని పార్టీ ప్రచారంలోకి దుమికారు. అందుకుగాను 21 నెలలపాటు జైలుశిక్షకు గురయ్యారు. జైలు నుంచి తప్పించుకుని మళ్లీ పట్టుబడి ఆరునెలలు కారాగార శిక్ష అనుభవిం చారు. కొత్తపట్నం, మంతెనవారి పాలెం రాజకీయ పాఠశాలలకు ప్రిన్సిపాల్‌గా వ్యవహ రించి అనేక మంది యువకులను సోషలిస్టులుగా, కమ్యూనిస్టులుగా తీర్చిదిద్దారు.



**రెండుసార్లు వినుకొండ మేజరు పంచాయతీ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. 1952, 1962లలో శాసనసభ్యునిగా ఎన్నికయ్యారు. 'పలనాడు వెలలేని మాగాణిరా' అనే సుప్రసిద్ధ గేయంతో తెలుగు సాహితీలోకంలో చిరస్థాయిగా నిలిచారు. అభ్యుదయ రచయితల సంఘం, ఆఫ్రో ఏషియన్ రచయితల సంఘం నిర్మాణంలో కృషి చేశారు. 1975 జూలై 14న సోవియట్ పర్యటన చేస్తూ మాస్కోలో మృతి చెందారు.**


సీపీఐ అభ్యర్థులు

గుంటూరు లోక్‌సభ
# జంగాల అజయ్‌కుమార్



జంగాల అజయ్‌కుమార్

గుంటూరు లోక్‌సభ నియోజకవర్గం నుంచి సీపీఐ అభ్యర్థిగా పోటీచేస్తున్న జంగాల అజయ్‌కుమార్ గుంటూరు నగరంలోని పాతగుంటూరు ప్రాంతంలో జంగాల సీతారామయ్య-తులసమ్మ దంపతులకు 1967 డిసెంబర్ 25న జన్మించారు. ఆయన విద్యాభ్యాసం మొత్తం గుంటూరులోనే జరిగింది. బీఏ వరకు చదువుకున్న ఆయన 18 సంవత్సరాలకే విద్యార్థి ఉద్యమంలో చేరారు. అనంతరం ప్రజానాట్యమండలి కళాకారుడిగా కూడా గుర్తింపు పొందారు. సాంస్కృతిక రంగంలో నాటక రచయితగా, కళాకారుడిగా అనేక అవార్డులు అందుకున్నారు. అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్)లో కింది స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వివిధ హోదాలలో జంగాల పనిచేశారు. భారత కమ్యూనిస్టు పార్టీలో డివిజన్ స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగి 2002లో పార్టీ గుంటూరు నగర కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. 2014లో పార్టీ జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. అక్కడి నుంచి నేటికి జిల్లా కార్యదర్శిగా కొనసాగుతూ గత రాష్ట్ర మహాసభలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యునిగా ఎన్నికయ్యారు. నగర కార్యదర్శిగా ఉన్న సమయంలో గుంటూరు నగరంలో వృద్ధాప్య, వితంతు, వికలాంగ పెన్షన్ ఉద్యమం, రేషన్ కార్డుల ఉద్యమం నడపటంతో పాటు అనేక మంది అర్హులకు లబ్ధి చేకూర్చిన ఘనతను జంగాలకు ఉంది. భూ పోరాటాన్ని నిర్వహించి ఎనిమిది రోజులు ఆమరణ నిరాహార దీక్ష సైతం చేపట్టారు. భూ పోరాటంలో భాగంగా కమ్యూనిస్టు పార్టీ అగ్రనాయకులు చంద్ర రాజేశ్వరరావు నగర్ నిర్మాణానికి కృషి చేశారు. పాతగుంటూరు శివారు ప్రగతినగర్ ఉద్యమానికి కూడా నాయకత్వం వహించారు. యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శిగా ఉన్న సమయంలో ఉవ్వెత్తున సాగిన విద్యుత్ ఉద్యమంలో అనేక పోరాటాలకు నాయకత్వం వహించారు.